RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:33 TUESDAY,JUNE 30,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :33 మంగళవారం, జూన్ 30, 2026, పేజీలు :12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వర్షాల నేపథ్యంలో రైతు ఆశీర్వాద సభ వాయిదా



**తెలంగాణ మహిళలకు గుడ్ న్యూస్.. ప్రభుత్వం మరో కొత్త పథకం.. ప్రారంభానికి అంతా రెడీ.** 12

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**రైతు భరోసా పంపిణీ అనంతరం ఘనంగా రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తాం..**

**రైతు సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం..**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**తెలంగాణ పత్రిక జూన్ 29 ఖమ్మం :** ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరుణ దేవుడు కరుణించాడని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈనెల 30న చింతకాని మండలం జగన్నాధపురం లో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ సభా ప్రాంగణాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి డిప్యూటీ సీఎం సోమవారం పరిశీలించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియాతో మాట్లాడాతూ వాతావరణ మిగతా2లో

## వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి అభ్యంతరాలను తెలియజేసిన సీతక్క

**జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న సీతక్క**

కొత్త పథకం ప్రవేశపెడితే మొత్తం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని వ్యాఖ్య

పీఎం ఆవాస్ యోజన కింద తక్షణమే గృహాలను మంజూరు చేయాలని విన్నపం



**తెలంగాణ పత్రిక :** వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని మంత్రి సీతక్క కేంద్రానికి తెలియజేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న ఆమె... తెలంగాణలో అమలు చేస్తున్న మిగతా2లో



2

## మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు

**మూసీ ప్రాజెక్టు భూసేకరణ, పునరావాసం అంశాలపై పొంగులేటి సమీక్ష**

**ఇళ్లు కోల్పోయే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ఆదేశం**

**భూములు కోల్పోయే రైతులకు పరిహారం, పునరావాసం కల్పిస్తామని వెల్లడి**

## కొడంగల్‌లో 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి

### వాటితోనే రేవంత్ గెలిచారా?

-దేశ వ్యాప్తంగా ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందన్న కవిత


-బోధన్ లో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని వెల్లడి

**తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ హాట్ టాపిక్ గా మారింది. దీనిపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు మిగతా2లో



## హైదరాబాద్‌కు రెండు గ్రోత్ ఇంజన్లు.. ఒకవైపు పశ్చిమం, మరోవైపు దక్షిణం

హైదరాబాద్ అభివృద్ధికి రెండు కీలక కారిడార్లుగా వెస్ట్ హైదరాబాద్, భారత్ ఫ్యూచర్ సిటీ



-వెస్ట్ హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఆకాశహర్మ్యాల నిర్మాణం దక్షిణాన ఫ్యూచర్ సిటీని

-ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేవంత్ ప్రభుత్వం

-ఫార్మా సిటీ భూములపైనే ఫ్యూచర్ సిటీ అంటూ బీఆర్ఎస్ ఆరోపణలు

-ఇది పోటీ కాదని, నగరం సామర్థ్యాన్ని పెంచే పరిణామమని నిపుణుల విశ్లేషణ

**తెలంగాణ పత్రిక :**హైదరాబాద్ మహానగరం తన ఆర్థిక, రియల్ ఎస్టేట్ సామ ర్థ్యాన్ని రెండు కీలక కారిడార్ల ద్వారా విస్తరి ంచుకుంటోంది. ఇప్పటికే తిరుగులేని వ్యాపార, సంపద కేంద్ర ంగా నిలిచిన పశ్చిమ హైదరాబాద్ ఒకవైపు అభి వృద్ధిని పరుగులు పెట్టిస్తుండగా, దానికి దీటుగా దక్షిణాన 'భారత్ ఫ్యూచర్ సిటీ' పేరుతో మరో కొత్త అధ్యాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2లో



కల్లూరులో ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) బ్రాంచి నూతన భవనాన్ని ప్రారంభోత్సవం చేసిన మంత్రి..

## రైతుల అభ్యున్నతే సహకార బ్యాంకుల ప్రగతికి పునాది

- కల్లూరులో పరిపాలన, మౌళిక వసతుల కేంద్రాలను తీర్చిదిద్దుతాం..
- రైతు బలపడితేనే బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతం..
- సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు తీసుకొస్తాం..
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**తెలంగాణ పత్రిక జూన్ 29 ఖమ్మం :** సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు పట్టణంలో సోమవారం ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) కల్లూరు బ్రాంచ్ నూతన భవనాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి 2లో

## మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం



జగిత్యాలలో నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**తెలంగాణ పత్రిక జూన్29 జగిత్యాల:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్స్ సాధికారత శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన "నషా ముక్త్ భారత్" కార్యక్రమాన్ని రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్స్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో మిగతా2లో



12

## హర్మూజ్ సంక్షోభంలో భారత్ విజయం

**టోల్ చెల్లించకుండా 12 నౌకలు ఇండియాకు**

## అమర్‌నాథ్ యాత్రకు శ్రీకారం..

12



8

## అయోధ్య విరాళాల రగడ.. చంపత్ రాయ్‌కు వీహెచ్‌పీ మద్దతు

రామమందిర నిధుల వివాదంలో చంపత్ రాయ్ రాజీనామాకు విపక్షాల పట్టు

విచారణకు సహకరించేందుకే ఆయన రాజీనామా చేశారన్న వీహెచ్‌పీ చీఫ్ అలోక్ కుమార్

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి

రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని నితిన్ నబిన్ ధీమా

యువతకు ఇచ్చిన హామీలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శ

**తెలంగాణ పత్రిక :**తెలంగాణ సమగ్రాభివృ ద్ధి బీజేపీతోనే సాధ్యమని, 'డబుల్ ఇంజిన్ సర్కార్' వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి మిగతా12లో





## 'సర్' జాబితాలో పేరు లేదని..

12

### జైలుకు పంపుతారనే భయంతో ఓ వ్యక్తి ఆత్మహత్య

- హైదరాబాద్ బోరబండ ప్రాంతంలో విషాదం
- పాస్‌పోర్ట్ తో పాటు ఇతర ప్రభుత్వ ఐడెంటిటీ కార్డుల్లో తప్పుగా ఉన్న పేరు
- సర్ జాబితాలోని పేరుతో సరిపోని డాక్యుమెంట్లు
- భయంతో ఆత్మహత్య చేసుకున్న కారు డ్రైవర్ ముజిబుర్

# వర్షాల నేపథ్యంలో రైతు ఆశీర్వాద సభ వాయిదా..

వాతావరణ పరిస్థితులు, వర్షాల కారణంగా ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్, జగన్నాథపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవనున్న రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సభా ప్రాంగణం పూర్తిగా బురదమయంగా మారిందని, ప్రస్తుత పరిస్థితుల్లో లక్షలాది మంది రైతుల సమక్షంలో సభ నిర్వహించడం సాధ్యం కాదని తెలిపారు. రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని సభను వాయిదా వేస్తోందని పేర్కొన్నారు. తొలుత ప్రారంభోత్సవ సభగా నిర్వహించాలని భావించిన ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తయిన అనంతరం మరింత వైభవంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం జిల్లాలో జూలై 3 లేదా 4వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరో వారం రోజుల వాతావరణ పరిస్థితులను సమీక్షించి, పరిస్థితులు అనుకూలిస్తే జూలై 6, 7 లేదా 8వ తేదీల్లో సభ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులు, ప్రజలు ఈ సభపై విశేష ఆసక్తి చూపుతున్నారని, వాతావరణం అనుకూలించిన వెంటనే నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ప్రజలు ఊహించని స్థాయిలో విజయవంతం అవుతుందని డిప్యూటీ సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాల కారణంగా చింతకాని మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేసినట్లు తెలిపారు. రైతుల భద్రత, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వర్షం అడ్డొచ్చినా రైతు సంక్షేమం ఆగదని, రైతు భరోసా నిధుల విడుదలకు సీఎం సిద్ధంగా ఉన్నారని మంగళవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం నిధులను విడుదల చేస్తారని మంత్రి వెల్లడించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ అంశాలపై ప్రతిపక్ష నాయకులు అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రైతు బంధు కింద రూ. 72 వేల కోట్లు అందించగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రైతు భరోసా ద్వారా రూ. 36 వేల కోట్ల సాయం అందించిందని అన్నారు. యూరియా పంపిణీ కోసం రూపొందించిన యాప్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుతూ ఉన్నాయని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని, ఈ పాలనలో తెలంగాణలో రైతు రాజ్యం సాకారమై దేశానికే మార్గదర్శకంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, డిఆర్డీవో శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి అభ్యంతరాలను తెలియజేసిన సీతక్క

వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని మంత్రి సీతక్క కేంద్రానికి తెలియజేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న ఆమె... తెలంగాణలో అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాల వివరాలను కేంద్రానికి వివరించారు. జులై 2న వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా? లేక కొత్త పథకం తీసుకురావాలా? అనే అంశంపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని సీతక్క ప్రకటించారు. కొత్త పథకం ప్రవేశపెడితే 100 శాతం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని, ఇది సమస్యాత్మకమని కేంద్రానికి తెలియజేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో 100 శాతం వేతనాల విధానం కొనసాగించాలని, మెటీరియల్ కాంపోనెంట్‌కు 75 శాతం కేంద్ర వాటా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పీఎం ఆవాస్ యోజన కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దనడంతో కేటాయింపులు లేవని... ఆ పథకం కింద తక్షణమే గృహాలు మంజూరు చేయాలని సీతక్క కోరారు. పీఎంజీఎస్‌వై రోడ్లకు అటవీ అనుమతులు ప్రధాన అడ్డంకిగా ఉన్నాయని, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. తెలంగాణలో జల్ సంచార్ విభాగంలో 13 జాతీయ అవార్డులు సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.

## కొడంగల్‌లో 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి... వాటితోనే రేవంత్ గెలిచారా?

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ హాట్ టాపిక్ గా మారింది. దీనిపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని... దీనిపై ఎన్నికల సంఘం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో కేవలం 800 ఓట్లను మాత్రమే తొలగించారని కవిత విమర్శించారు. కానీ తాము క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే.. అక్కడ ఏకంగా 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు తేలిందని అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి 32 వేల మెజారిటీ తోనే గెలిచారని.. ఈ డూప్లికేట్ ఓట్లతోనే ఆయన గెలిచారా? అనే అనుమానం తమకు ఉందన్నారు. సినీనటుడు ప్రకాశ్ రాజ్‌కు రెండు వేర్వేరు చోట్ల ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగిం చడానికి ఏడేళ్ల సుదీర్ఘ సమయం పట్టిందని ఈసీని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉండే చాలా మంది ఓటర్లకు అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఓట్లు ఉన్నాయని, ఈ డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో అధికారులు ఫెయిల్ అయ్యారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 'సర్' ప్రక్రియ జరుగుతున్నందున.. రాష్ట్రాల మధ్య ఉన్న ఓటర్ డేటాను లోతుగా పరిశీలన చేయాలని కవిత సూచించారు. ఒక పౌరుడికి దేశంలో ఎక్కడైనా ఒకే ఒక్క చోట మాత్రమే ఓటు ఉండేలా చూడాలని అన్నారు. డూప్లికేట్ ఓట్ల స్కామ్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## హైదరాబాద్‌కు రెండు గ్రోత్ ఇంజన్లు.. ఒకవైపు పశ్చిమం, మరోవైపు దక్షిణం

ఈ రెండు కారిడార్లు పరస్పరం పోటీ పడకుండా, నగరం భవిష్యత్ అభివృద్ధికి రెండు చోదక శక్తులుగా (గ్రోత్ ఇంజన్లు) పనిచేస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**సంపద కారిడార్‌గా పశ్చిమ హైదరాబాద్**

గత రెండు దశాబ్దాలుగా హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, నియోపోలిస్ వంటి ప్రాంతాలతో కూడిన పశ్చిమ హైదరాబాద్.. నగరం రూపురేఖలను మార్చేసింది. గ్లోబల్ కంపెనీలు, గ్రేడ్-ఏ ఆఫీస్ స్పేస్‌లు, ప్రీమియం నివాస ప్రాజెక్టులతో ఈ ప్రాంతం హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన రియల్ ఎస్టేట్ మార్కెట్‌గా నిలబెట్టింది. ప్రస్తుతం కోకాపేట, నియోపోలిస్, ఉస్మాన్ నగర్ వంటి ప్రాంతాల్లో 60 నుంచి 70 అంతస్తుల ఆకాశహర్మ్యాల నిర్మాణానికి అనుమతులు లభించడంతో ఇక్కడ అభివృద్ధి నిరంతరాయంగా సాగుతోంది.

**రూపుదిద్దుకుంటున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'**

మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం హైదరాబాద్‌కు నాలుగో నగరంగా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించింది. రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు మండలం మీర్ఖాన్‌పేటలో జూన్ 10, 2026న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖీజణూ) ప్రధాన కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి దక్షిణంగా, శ్రీశైలం-నాగార్జునసాగర్ జాతీయ రహదారుల మధ్య సుమారు 30,000 ఎకరాల్లో ఈ నగరాన్ని నిర్మించనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు వంటి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, దేశంలోనే తొలి నెట్-జీరో స్మార్ట్ సిటీగా దీనిని తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చెబుతోంది. డిసెంబర్ 2026 నాటికి సింగపూర్‌కు చెందిన డీపీ ఆర్కిటెక్ట్స్ సంస్థ దీని మాస్టర్ ప్లాన్‌ను పూర్తి చేయనుంది.

**రాజకీయ వివాదం..**

అయితే, ఈ ప్రాజెక్టుపై రాజకీయంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించిన 'ఫార్మా సిటీ'ని రద్దు చేసి, అక్కడి భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం 'ఫ్యూచర్ సిటీ' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను ప్రభుత్వం ఖండించింది. రైతులకు నష్టం జరగకుండా చూస్తామని, ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## రైతుల అభ్యున్నతే సహకార బ్యాంకుల ప్రగతికి పునాది...

సహకార బ్యాంకులు రైతులకు, గ్రామీణ ప్రజలందరికీ ఆర్థిక పరంగా అండగా నిలుస్తూ, పొదుపు, రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు పట్టణంలో సోమవారం ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) కల్లూరు బ్రాంచ్ నూతన భవనాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రైతులకు మరింత చేరువలో, సౌకర్యవంతమైన బ్యాంకింగ్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కల్లూరులో నూతన భవనంలో డీసీసీబీ శాఖను ప్రారంభించామని తెలిపారు. రైతు సుభిక్షంగా ఉంటేనే సహకార బ్యాంకులు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. రైతుల ఆదాయం పెరిగి, వారు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినప్పుడు బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, తద్వారా మరింత మంది రైతులకు రుణాలు అందించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కల్లూరు బ్రాంచ్ ఆర్థికంగా బలమైన శాఖగా ఎదగడానికి వ్యాపారవేత్తలు, ప్రజలు తమ డిపాజిట్లను సహకార బ్యాంకులోనే ఉంచేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. బ్యాంకు బలోపేతమైతే స్థానిక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న మంత్రి, ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం లభించిందన్నారు. కల్లూరుకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేస్తూ, త్వరలో ఇంటిగ్రేటెడ్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఆధునిక పరిపాలనా సముదాయాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు. కల్లూరు మండలంలో సాగునీరు, తాగునీరు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, మౌళిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో మండల కార్యాలయాలు, కళాశాల భవనాలు, నీటి పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వేంసూరులో నిర్మాణంలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభమైతే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి తెలిపారు. ఖమ్మం-- అశ్వారావుపేట పాత రహదారిని నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. అలాగే గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి ఎగ్జిట్, ఇతర మౌళిక వసతుల కల్పనకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మంచి పేరును మరింత పెంచేలా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏ అవకాశం వచ్చినా ముందుగా సత్తుపల్లి నియోజకవర్గానికి తీసుకురావడానికి కట్టుబడి ఉంటానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యేమట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, డిసిసిబి బ్యాంక్ ప్రయివేట్ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకే ఋణాలందిస్తున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలన్నారు. రైతులకు ఎన్ని రకాల రుణాలు వస్తాయో అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ గంగాధర్, ఏసీపీ వసుంధర యాదవ్, బ్యాంక్ సిఇఓ ఎన్. వెంకట ఆదిత్య, డిజిఎం ఎం. సర్వేశ్వర రావు, ఎజిఎం బి. చందర్ రావు, మేనేజర్ ఎం. అనిత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బాగం నీరజ, కల్లూరు మునిసిపల్ చైర్మన్ ఎం. మోహన్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు

మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగనీయబోమని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భూసేకరణ, పునరావాసం అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి... మానవీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకుని భూసేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని సూచించారు. భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం, పునరావాసం అందించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరం మరింత అందంగా మారాలని, విస్తృతంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రాజెక్టు వల్ల ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## అయోధ్య విరాళాల రగడ.. చంపత్ రాయ్‌కు వీహెచ్‌పీ మద్దతు

ఈ నేపథ్యంలో, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కు విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అధ్యక్షుడు అలోక్ కుమార్ గట్టిగా మద్దతు పలికారు. అంతేకాదు, రాయ్ రాజీనామాను డిమాండ్ చేసిన రాజకీయ నాయకులపై ఆయన తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగారు. అయోధ్య రామమందిరంలో భక్తులు సమర్పించిన నగదు, ఆభరణాలు, వెండి ఇటుకలు వంటి విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలు వెల్లువెత్తడంతో, నైతిక బాధ్యత వహిస్తూ చంపత్ రాయ్ ఇటీవలే తన పదవికి రాజీనామా చేశారు. ఈ విషయంపై సోమవారం మాట్లాడిన అలోక్ కుమార్, ఈ వ్యవహారంలో పారదర్శకమైన, నిష్పాక్షికమైన విచారణకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ట్రస్ట్ తీసుకున్న చర్యలే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. "ఈ ఆరోపణలు వెలుగులోకి రాగానే ట్రస్ట్ వెంటనే ప్రాథమిక విచారణ జరిపి, దోషులను గుర్తించి, రూ. 80 లక్షలు రికవరీ చేసింది. ఆ తర్వాత ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇచ్చిన నివేదిక ఆధారంగా 8 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది" అని అలోక్ కుమార్ వివరించారు. విచారణకు ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే చంపత్ రాయ్‌తో పాటు మరో ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా కూడా స్వచ్ఛందంగా తమ పదవుల నుంచి తప్పుకున్నారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా, చంపత్ రాయ్ రాజీనామా కోరిన నేతల తీరును అలోక్ కుమార్ తప్పుబట్టారు. గతంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ ఎందరో నేతలు పదవుల్లోనే కొనసాగారని ఆయన గుర్తుచేశారు. "అరెస్ట్ అయినప్పటికీ కేజ్రీవాల్ జైలు నుంచే ముఖ్యమంత్రిగా కొనసాగాలని పట్టుబట్టారు. జేఎంఎం ఎంపీల కొనుగోలు కేసులో మాజీ ప్రధాని నరసింహారావుపై, బోఫోర్స్ కుంభకోణంలో రాజీవ్ గాంధీపై ఆరోపణలు వచ్చినా వారెవరూ రాజీనామా చేయలేదు" అని విమర్శించారు. ఆప్, కాంగ్రెస్ సీనియర్ నేతల ప్రవర్తనకు, చంపత్ రాయ్ నైతిక ప్రవర్తనకు మధ్య ఉన్న తేడా ఇదేనని ఆయన వ్యాఖ్యానించారు.

## మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్స్ సాధికారత శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన "నషా ముక్త్ భారత్" కార్యక్రమాన్ని రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్స్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, నషా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. యువత దేశ భవిష్యత్తు అని, వారు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాలను నిలబెట్టేలా ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. "ఒక్కసారి మాత్రమే తీసుకుంటే ఏమవుతుంది'' అనే నిర్లక్ష్య ధోరణే జీవితాన్ని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని, డ్రగ్స్‌కు అలవాటు పడిన తర్వాత దాని నుంచి బయటపడటం ఎంతో కష్టమని మంత్రి హెచ్చరించారు. అందువల్ల ప్రతి యువకుడు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని అడ్లూరి పిలుపునిచ్చారు. కళాశాలలు, విద్యాసంస్థలు లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే జిల్లా పోలీసు యంత్రాంగానికి సమాచారం అందించాలని మంత్రి సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని అన్నారు. యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించి, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకుని, క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని పేర్కొంటూ, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి యువకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖకు తెలియజేసి సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ వంటి అవగాహన కార్యక్రమాలు యువతలో చైతన్యం పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం వివిధ శాఖల సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. యువత, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల దుష్పరిణామాలను తెలుసుకుని వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. మత్తు వ్యసనానికి గురైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా వైద్య చికిత్స, కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మత్తు రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలపై సమాచారాన్ని గోప్యంగా అందించిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని పేర్కొంటూ, మత్తు రహిత జగిత్యాల -- మత్తు రహిత తెలంగాణ లక్ష్య సాధనకు ప్రతి పౌరుడు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, మున్సిపల్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కలుపు మందు పిచికారీ చేయించిన సర్పంచ్ పగడాల

**తెలంగాణ పత్రిక దమ్మపేట, జూన్ 29**

వర్షాకాలం దృష్ట్యా దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు వెంబడి, ఇండ్ల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు చావడానికి, ఖాళీ స్థలాల నుండి పాములు వస్తున్నాయని పిర్యాదులు రావడంతో చర్యలు చేపట్టిన గ్రామ పంచాయతీ సోమవారం మోడల్ కాలనీ వాటర్ ట్యాంకు ప్రాంతం నుండి కలుపు మందు కొట్టే కార్యక్రమం ను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలుపు మందు కొట్టే ముందు ప్రజలకు బయట పెట్టిన వంట



పాత్రలు, మంచి నీళ్ళ బిందెలు, బట్టలు తీయమని, ఇంటి తలుపులు వేసుకోమని ముందస్తు జాగ్రత్తలలో భాగంగా పంచాయతీ సిబ్బంది ప్రజలకు తెలియజేసి కలుపుమందు కొట్టిస్తున్నారు. కలుపు మందు పిచికారి చేయడం వలన అనవసరమైన కలుపు మొక్కలు పెరగకుండా నిరోధించ వచ్చు అని, తద్వారా దోమల బెడద నుంచి గ్రామాన్ని కాపాడ వచ్చు అని 100% స్వచ్ఛ గ్రామంగా దమ్మపేట గ్రామ పంచాయతీని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ రమాదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది మహాదేవ సాయి, పగడాల గోపి తదితరులు ఉన్నారు.

# జగిత్యాల అర్బన్ డబుల్ బెడ్ రూమ్ కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలి

**-రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసుల ఆవేదన.**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 29**

జగిత్యాల అర్బన్ డబుల్ బెడ్ రూమ్ కాలనీకి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కాలనీవాసులు తమ ఆవేదన, ఆందోళన తెలియజేశారు. 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 4,000 మందికి 70 గజాల స్థలంలో ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం చేపట్టగా,వివిధ దశల్లో అసంపూర్తిగా నిలిచిపోయాయి. తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఖర్చులతోనే లబ్ధిదారులకు 4520 డబ్బులు బెడ్ రూమ్ సముదాయాలు కల్పించి పత్రాలు



అందజేశారు. అప్పటినుండి ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీకి రవాణా సౌకర్యం అనేది కల్పించలేదు,కాలనీవాసులు ఎన్నిసార్లు ఆర్టీసీ మేనేజర్ కి రవాణా సౌకర్యం కల్పించాలని ఎన్ని వినతి పత్రాలు సమర్పించిన పట్టించుకోలేదని విమర్శలు కాలనీవాసులు వ్యక్తం చేశారు. జగిత్యాల నుండి రానుపోను సుమారు 6 నుంచి 7 కిలోమీటర్ల దూరం ఉన్నందున వివిధ పనుల నిమిత్తం, ఉద్యోగాల నిమిత్తం జగిత్యాలకు వెళ్లి అర్బన్ కాలనీకి రావడానికి ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నందున తమకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా కాలనీవాసులు డిమాండ్ చేశారు. ప్రతి రోజు రెండు లేదా మూడు ట్రిప్పులు బస్సు సౌకర్యం పాత బస్టాండ్ వరకు కల్పించినట్లయితే తమకి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఈ సందర్భంగా కాలనీవాసులు తెలియజేశారు

# సూర్యాపేట నియోజకవర్గంలో ఉన్న మొట్టమొదటి కాంగ్రెస్ పార్టీ వర్గంగా బడుగు బలహీన వర్గాల నాయకుడు తండు శ్రీనివాస్ యాదవ్ వర్గం

**-ప్రభుత్వంలో సూర్యాపేట జిల్లా నుండి బీసీ నాయకునికి రాష్ట్రస్థాయి గుర్తింపు దక్కదా**

**తెలంగాణ పత్రిక, సూర్యాపేట, జూన్ 29**

సూర్యాపేట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాష్ట్ర పిసిసి సీనియర్ ఓబిసి వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నటువంటి తండు శ్రీనివాస్ యాదవ్ సూర్యాపేటలో ఉన్నటువంటి మొట్టమొదటి కాంగ్రెస్ వర్గానికి సంబంధించిన నాయకునిగా గుర్తింపు పొందిన నాయకుడు. తన తండ్రి కూడా ఉమ్మడి జిల్లాలో ఐ న్ టి యూ సి లీడర్ గా ,తన సోదరి, సర్పంచ్ , ఎంపీపీ గా కాంగ్రెస్ పార్టీ లో పనిచేసిన నాయకులుగా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి.చదువుకునే రోజుల నుండి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లాంటి ఉన్నతమైన వ్యక్తులను ఇన్స్పిరేషన్ గా తీసుకొని ఎన్ ఎస్ యు ఐ స్టూడెంట్ విద్యార్థి లీడర్ గా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి యువజన కాంగ్రెస్ నాయకునిగా పట్టణ కాంగ్రెస్ నాయకునిగా, ఉమ్మడి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకునిగా పని చేయడం జరిగింది. సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులుగా పని చేస్తున్న సందర్భంలో ఎందరో యువ నాయకులను నాయకులు గా తయారుచేసి కౌన్సిలర్లుగా, సర్పంచులుగా ఎంపీటీసీలుగా ఎన్నో ఉన్నతమైన పదవులు సాధించిన లీడర్ గా నాయకులను తయారు చేయడం జరిగింది. సూర్యాపేట నియోజకవర్గంలో గతంలో ఎస్సీ రిజర్వ్ స్థానం నియోజకవర్గంగా ఉండటంతో రెండుసార్లు తన నాయకత్వంలో ఎమ్మెల్యే టికెట్లు ఇప్పించుకొని పార్టీ కోసం పనిచేసి ఎమ్మెల్యేలుగా గెలిపించడం జరిగింది. పార్టీ కోసం పార్టీలోని కార్యకర్తల కోసం కొన్ని కొన్ని సందర్భాలలో జైలు కు వెళ్లిన వ్యక్తి తండు శ్రీనివాస్ యాదవ్. సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం విద్యానగర్లో కాంగ్రెస్ పార్టీ ఆఫీసును సాధించుకొని నిర్మించుకున్న వ్యక్తి తండు శ్రీనివాస్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ కోసం సూర్యాపేట జిల్లాలో గత 40 సంవత్సరాల నుండి పార్టీ కోసం పనిచేసి ఎటువంటి పార్టీలు మారకుండా పార్టీ కోసం పనిచేసిన నాయకుడు బిసి ముద్దుబిడ్డ తండు శ్రీనివాస్ యాదవ్ మాత్రమే అన్నది సత్యం. సూర్యాపేట నియోజకవర్గంలో తనకున్న చరిష్మాతో తనకున్న పరిచయాలతో ఎందరో నాయకులతో కలిసి పనిచేసి సూర్యాపేట కాంగ్రెస్ లో నేనున్నాను అనే విధంగా సూర్యాపేట జనరల్ స్థానం గా మారానంతవరకు జరిగింది. సూర్యాపేట జనరల్ స్థానం గా మారిన తర్వాత సూర్యాపేటకు అప్పటి తుంగతుర్తి లీడర్ టైగర్ దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గం నుండి పోటీ చేయడం వలన తనకు ఎమ్మెల్యే అవకాశాలు రాలేదన్నది కూడా నిజం. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి లాంటి సీనియర్ నాయకుడు లేకపోతే కచ్చితంగా సూర్యాపేట సీటు తండు శ్రీనివాస్ యాదవ్ కి దక్కేదన్న మాట కూడా వాస్తవమే. మొట్టమొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లీడర్ గా రాష్ట్రస్థాయిలో చరిష్మా ఉన్న లీడర్ గా రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గానికి జనరల్ స్థానానికి పోటీ చేయడం వలన పార్టీ సూచనల మేరకు నామినేషన్ విత్ డ్రా చేసుకోవడం జరిగింది తండు శ్రీనివాస్ యాదవ్. అయినా తనకు టికెట్ దక్కలేదా అనిగాని ఏమి చింతించకుండా కన్న తల్లి లాంటి పార్టీ లో ఎన్నో అవకాశాలు వస్తాయని పార్టీ కోసం పని చేసిన వ్యక్తి. పార్టీపై బెదిరింపు చర్యలు కానీ బల నిరూపణ చర్యలు గాని ఏనాడు చేయలేదు . పార్టీ కోసం ఎంతో పని చేసిన ప్రభుత్వ ఏర్పడిన తర్వాత తగిన గుర్తింపు బీసీ నాయకులకు దక్కలేదు అన్నది సూర్యాపేట జిల్లాలో చర్చించుకుంటున్న విషయం. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ కోసం పని చేసి ఎన్నో సేవలు చేసిన నాయకులకు తగిన గుర్తింపు లేకపోతే నష్టపోయేది కూడా పార్టీనే, సూర్యాపేట జిల్లా నుంచి ఏ ఒక్క బీసీ నాయకులు కూడా రాష్ట్రస్థాయిలో పదవులు దక్కలేదన్నది వాస్తవమే. సూర్యాపేట జిల్లాలో ఎస్సీ కేటగిరిలో రెండు రాష్ట్రస్థాయి పదవులు ఒక ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గారికి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం గారికి దక్కడం జరిగింది ఇది సంతోషించే విషయం . బీసీ నాయకులలో ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా నుండి,నియోజకవర్గం నుండి రాష్ట్రస్థాయి పదవి దక్కలేదు. ప్రస్తుతం సూర్యాపేట నియోజకవర్గంలో వర్గాల ఆధిపత్య పోరు నడవడం జరుగుతుంది. ఇటువంటి వర్గాల ఆధిపత్య పోరు వలన పార్టీకి నష్టమే తప్ప లాభం లేదు. ఇప్పటికే మూడుసార్లు చేజేతులారా స్వల్ప ఓట్ల తేడాతో నియోజకవర్గం చేయి జారిపోయింది. సూర్యాపేటలో బడుగు బలహీన వర్గాల నాయకుడిగా మొదటి నుండి పనిచేసిన తండు శ్రీనివాస్ యాదవ్ లాంటి వ్యక్తిని ప్రభుత్వం ఏ విధంగా గౌరవించుకుంటుందో వేచి చూడాల్సి ఉంది. సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్లో నేడు ఎటు చూసిన మూడు వర్గాలుగా విడిపోయినదని చర్చలు సాగుతున్నాయి కానీ ఏనాడో మొదటి వర్గంగా సూర్యాపేటకు కాంగ్రెస్ పార్టీ దిక్కుగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసినటువంటి నాయకుడు తండు శ్రీనివాస్ యాదవ్ వర్గం అనేది జగమెరిగిన సత్యం. తండు శ్రీనివాస్ యాదవ్ లాంటి వ్యక్తిని తమ పార్టీలో చేర్చుకోవాలని గతంలో తెలుగుదేశం పార్టీ, మరియు టిఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉన్న టైంలో మంచి అవకాశాలు కల్పిస్తామని సముచిత స్థానం కల్పిస్తామని హామీలు ఇచ్చి నా కూడా పార్టీ వదిలి వెళ్ళకుండా నమ్ముకున్న కాంగ్రెస్ కన్న తల్లి లాంటి పార్టీ కోసం పని చేస్తున్న వ్యక్తి సూర్యాపేట నియోజకవర్గం నాయకుడు తండు శ్రీనివాస్ యాదవ్. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పదవి అవకాశం వచ్చిన అప్పటి అధినాయకత్వం సూచన మేరకు సీనియర్ నాయకులు మీలాసత్యనారాయణ గారికి ఇవ్వడం జరిగింది.సూర్యాపేట నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన సందర్భంలో పార్టీ కుమ్ములాటలతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మూడు రోజులు ముచ్చటగా అటు ఇటు తిప్పి ఇబ్బందులు పడ్డ నాయకుడిగా తండు శ్రీనివాస్ యాదవ్ ఎన్నో ఇబ్బందులు పడటం జరిగింది. కానీ ఆ సందర్భంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కోసం పోటీపడిన వ్యక్తి ఇతర పార్టీలకు మారాడు తప్ప, పార్టీలో ఎన్ని ఇబ్బందులు అయినా ఎదుర్కొని పార్టీలో నిలబడిన నికాసైన కాంగ్రెస్ నేత బడుగు బలహీన వర్గాల నాయకుడు తండు శ్రీనివాస్ యాదవ్ మాత్రమే. అప్పటికి ఇప్పటికీ బీసీలకు ఎస్సీల వర్గాలకు అందుబాటులో ఉండే వర్గం నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తి తండు శ్రీనివాస్ యాదవ్ . పార్టీ అధినాయకత్వం ఏ విధంగా ఆలోచించి ఈ వర్గపోరులను ఆపి ప్రభుత్వం ఎవరిని ఎలా సముచిత స్థానంలో నిలబెడుతుందో అని సూర్యాపేట జిల్లా మరియు నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు.



# గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల జూన్ 29 (తెలంగాణ పత్రిక):**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును న్యాయ బద్ధంగా పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# గ్రీవెన్స్ డేలో 26 ఫిర్యాదుల స్వీకరణ అదనపు ఎస్పీ చంద్రయ్య



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 29, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులను అదనపు ఎస్పీ చంద్రయ్య స్వీకరించారు. ఈసందర్భంగా సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ బాధితుల సమస్యలను చట్టపరంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆదేశించారు అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని అదనపు ఎస్పీ తెలిపారు.


డిప్యూటీ కలెక్టర్ మరియు సమర్థ అధికారి (NSEL), ముంబై కార్యాలయం

2వ అంతస్తు, డి.డి. బిల్డింగ్, MPID-NSEL శాఖ, ఓల్డ్ కస్టమ్ హౌస్, ముంబై - 400001

ఆన్‌లైన్ ఈ-వేలం ప్రకటన

ఆన్‌లైన్ వేలం కొరకు ప్రకటన

గౌరవనీయ భారత సుప్రీంకోర్టు కమిటీ ఆదేశాల మేరకు

| Sr. No. | రాష్ట్రం | ఆస్తి వివరాలు | విస్తీర్ణం | రిజర్వ్ ధర (INR) | ఈఎండీ మొత్తం (INR) |
|---|---|---|---|---|---|
| 1 | తెలంగాణ | ఇల్లు నెం.2-2-534/1, సర్వే నెం.331/A, రామ్ నగర్, కిషన్‌పుర, హనుమకొండ, జిల్లా వరంగల్-506001 | భూమి - 231 చ.మీ. భవనం - [illegible] చ.మీ. | 1,15,10,136 | 11,51,014 |
| 2 | తెలంగాణ | వ్యవసాయ భూమి, సర్వే నెం.1093, వరంగల్ ఫోర్ట్, జిల్లా వరంగల్-506007 | 4.00 ఎకరాలు | 2,67,09,276 | 26,70,928 |
| 3 | తెలంగాణ | వ్యవసాయ భూమి (కొత్త), సర్వే నెం.1093, జిల్లా వరంగల్-506007 | 2.00 ఎకరాలు | 89,03,092 | 8,90,309 |
| 4 | తెలంగాణ | ఓపెన్ ప్లాట్, సర్వే నెం.331/A, హసన్‌పర్తి, జిల్లా వరంగల్-506371 | 505.84 చ.మీ. | 18,71,608 | 1,87,161 |

ఈఎండీ (EMD) సమర్పించడానికి చివరి తేదీ: 12 ఆగస్టు 2026 సాయంత్రం 5:00 గంటల వరకు
19 ఆగస్టు 2026 ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు

స్థలం: ముంబై
తేదీ: 30 జూన్ 2026

డిప్యూటీ కలెక్టర్ మరియు సమర్థ అధికారి (NSEL), ముంబై

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## వసతి గృహానికి భవనాన్ని మంజూరు చేయండి



**ముధోల్:29జూన్(తెలంగాణ పత్రిక)**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఎస్సీ, ఎస్టీ బాలికల వసతి గృహానికి నూతన భవనాన్ని మంజూరు చేయాలని ఏఐపీఎస్ యూ, పీడీఎస్ యూ విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం భైంసా పట్టణంలో సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐపీఎస్ యూ జిల్లా కార్యదర్శి గడపాలే పరమేశ్వర్,పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షులు మహేందర్ లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పాత భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఓ ప్రైవేటు భవనంలో అరకొర వసతులతో శతమతమవుతున్నారన్నారు. సుమారు వసతి గృహంలో 50 నుంచి 70 మంది విద్యార్థులు ఇరుకుగా మరుగుదొడ్లు, స్నానపు గదులకు తగిన సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు విద్య, ఆరోగ్యం, భద్రత కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ వసతి త్వరలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజారామ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి ప్రైమరీ స్కూల్‌లో ఘనంగా బ్లూ డే వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 29**

త్రివేణి ప్రైమరీ స్కూల్‌లో చిన్నారులలో రంగుల పట్ల అవగాహన, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో "బ్లూ డే" కార్యక్రమాన్ని సోమవారం త్రివేణి స్కూల్లో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నీలిరంగు దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. నీలిరంగుకు సంబంధించిన బెలూన్లు, పూలు, బొమ్మలు, వివిధ వస్తువులను తీసుకువచ్చి ప్రదర్శించారు. ఉపాధ్యాయులు నీలిరంగు ప్రాధాన్యతను, ప్రకృతిలోని ఆకాశం, సముద్రం వంటి నీలిరంగు అంశాల గురించి పిల్లలకు సులభంగా వివరించారు. పాటలు, నృత్యాలు, ఆటలు, రంగుల గుర్తింపు కార్యక్రమాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి చిన్నారిని ఉపాధ్యాయులు అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి జగదీశ్వరి అభినందించారు. అలాగే పాఠశాల సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, సౌజన్య పాల్గొని విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యత, క్రమశిక్షణ సృజనాత్మకతను పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**-చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.**



**రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 28 తెలంగాణ పత్రిక.**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమం గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం మర్చిపోవద్దని పిలుపునిచ్చారు. చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, నర్కూడ గ్రామ ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య,సిహెచ్ రాజు, లింగం నవీన్, బూర్కుంట నాగేష్, కే నగేష్ వినోద్, ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల కేటాయింపులో వివక్షను వెంటనే నివారించాలి

**-జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్‌ల వినతి.**

**జగిత్యాల జిల్లా, జూన్ 29 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల రూరల్ మండలంలోని గ్రామపంచాయతీలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధుల కేటాయింపులో తీవ్ర వివక్ష జరుగుతోందని ఆరోపిస్తూ పలువురు గ్రామ సర్పంచ్‌లు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ, జిల్లాలోని కొన్ని గ్రామపంచాయతీలకు వరుసగా కోట్ల రూపాయల విలువైన ఉపాధి హామీ పనులు,నిధులు మంజూరు చేస్తుండగా,మరికొన్ని గ్రామపంచాయతీలను పూర్తిగా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని గ్రామపంచాయతీలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నప్పటికీ,కొద్ది గ్రామాలకు మాత్రమే ప్రాధాన్యత కల్పిస్తూ మిగతా గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన సిమెంట్ కాంక్రీట్ రోడ్లు, డ్రైనేజీలు,చెక్‌డ్యాంలు,ఫార్మ్ పాండ్లు,నీటి సంరక్షణ పనులు,గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధి



కార్యక్రమాలు నిధుల కొరతతో నిలిచిపోయాయని తెలిపారు. దీంతో గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు గ్రామాల అభివృద్ధి కూడా తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులుగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నా, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు అత్యంత కీలకమని చెప్పారు. అధికారుల వివక్షత కారణంగా కొన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందుకు సాగుతుండగా,మరికొన్ని గ్రామాలు వెనుకబడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామానికి సమానంగా అందాలని, ప్రస్తుతం కొన్ని గ్రామాలపైనే సవతి తల్లి ప్రేమ చూపుతూ మిగతా గ్రామాలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రామాల అవసరాలు, జనాభా,భౌగోళిక పరిస్థితులు, అభివృద్ధి అవసరాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలకు సమాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు వెంటనే పరిపాలనా అనుమతులు మంజూరు చేసి అవసరమైన నిధులు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు సర్పంచ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పొట్టవతిని సతీష్,రాజేందర్,సురేందర్, గంగన్న,మహేష్,పల్లి లక్ష్మీ, రవి,కవిత,స్వామిరెడ్డి,వంశీ, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు

**-ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 29**

జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ములకలపల్లి మండలంలో పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంతో పాటు ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలు పంపిణీ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని బీఎల్‌వోలకు సూచించారు. ఫారాల పంపిణీ సందర్భంగా ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లే సమయంలో ప్రతి కుటుంబాన్ని తప్పనిసరిగా కలుసుకుని అవసరమైన వివరాలను నమోదు చేయాలని, ఏ ఒక్క అర్హుడూ మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఓటరు జాబితా సవరణను పూర్తిస్థాయి పారదర్శకతతో, భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి అర్హులైన




వారి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన ఫారాలను గడువులోపు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న చికిత్స విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇన్‌పేషెంట్ వార్డు, ఔట్‌పేషెంట్ వార్డు, ప్రసూతి గది, రక్త పరీక్షల గది, ఫార్మసీ, ఔషధ నిల్వ కేంద్రం, ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి రోజువారీగా వచ్చే ఔట్‌పేషెంట్ల సంఖ్య, చికిత్స పొందుతున్న ఇన్‌పేషెంట్ల సంఖ్య, నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా, ఔషధ నిల్వలు ఎంత మేరకు ఉన్నాయో పరిశీలించారు. అవసరమైన మందులు, పరీక్షా సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులు, పరీక్షా కిట్లు, వైద్య సామగ్రిని తగినంతగా నిల్వ ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు, సురక్షితమైన తాగునీటి వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు, పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ స్వాతి బిందు, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, వైద్యాధికారి డాక్టర్ సాయి కళ్యాణ్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీకృష్ణ, మెడికల్ సిబ్బంది ఇమ్రాన్, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు రూ.4016 జీవన భృతి, పీఎఫ్ పెన్షన్ రూ.6000 అమలు చేయాలి

**-కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్లమెంట్‌లో, కేటీఆర్ అసెంబ్లీలో బీడీ కార్మికుల సమస్యలపై మాట్లాడాలి: బీడీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 29, తెలంగాణ పత్రిక**

బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.4016 జీవన భృతి వెంటనే అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల పీఎఫ్ పెన్షన్‌ను రూ.6000కు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీడీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ముషం రమేష్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులకు రూ.4016 జీవన భృతి అందిస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఉత్తర తెలంగాణలో ప్రతి ఇంటిలో బీడీ కార్మికులు ఉన్నారని, ఎన్నికల్లో బీడీ కార్మికుల




ఓట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల పీఎఫ్ పెన్షన్ పెంపు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం చాలామంది బీడీ కార్మికులకు నెలకు రూ.1000 లోపే పెన్షన్ వస్తోందని, కనీస జీవనానికి కూడా అది సరిపోవడం లేదన్నారు. పీఎఫ్ పెన్షన్‌ను రూ.6000కు పెంచాలని కార్మిక సంఘాలు ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బీడీ కార్మికుల ఓట్లతో గెలిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్లమెంట్‌లో బీడీ కార్మికుల పీఎఫ్ పెన్షన్ పెంపుపై గళం విప్పాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడు కేటీఆర్ అసెంబ్లీలో బీడీ కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీ, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు పరస్పర విమర్శలకే పరిమితం కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. బీడీ కార్మికులకు రూ.4016 జీవన భృతి, పీఎఫ్ పెన్షన్ రూ.6000 అమలు చేయకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురం పద్మ, ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, జవ్వాజి విమల, అన్నదాత గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు లక్ష్మణ్, జిందం కమలాకర్, దాసరి రూప, గుంటి అనిల్, బెజిగం సురేష్, ఆడెపు రజిత, పిల్లి జాను, సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వటసావిత్రి వ్రతం

**ముధోల్: 29జూన్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మర్రిచెట్టు వద్ద మహిళలు సోమవారం వట సావిత్రి పౌర్ణిమను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని జటా శంకర, శివాలయాల వద్ద మహిళలు మర్రిచెట్టు వృక్షానికి సాంప్రదాయంగా దారాన్ని 108 సార్లు చుట్టుతూ, ప్రదీక్షలో చేస్తూ మొక్కులను చెల్లించుకున్నారు. తమ



భర్తలు దీర్ఘయువుగా, ఆయురారోగ్యాలతో ఉండాలని మర్రి చెట్టుకు పూజలను చేశామన్నారు. మర్రి చెట్టుకు దీర్ఘకాలం జీవించే శక్తి ఉండటం వల్ల, తమ వైవాహిక జీవితం కూడా అలాగే కలకాలం సుఖసంతోషాలతో మర్రి చెట్టుకు ప్రతి ఏడాది పూజలు చేస్తామన్నారు. దీంతో మహిళలు ఉపవాస దీక్షలను చేపట్టారు. అనంతరం ఒకరినొకరు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు.

# కన్నాపూర్‌లో గుడుంబా నిర్మూలనకు గ్రామ పంచాయతీ కఠిన చర్యలు

**-ముగ్గురికి నోటీసులు**

**జగిత్యాల రూరల్,తెలంగాణ పత్రిక, జూన్ 29:**

జగిత్యాల రూరల్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలు,అక్రమ మద్యం కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామ పంచాయతీ కఠిన చర్యలు చేపట్టింది.గ్రామసభలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం మేరకు గుడుంబా విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులకు గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి అధికారిక నోటీసులు జారీ చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు, శాంతిభద్రతలు, సామాజిక వాతావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు గ్రామ పంచాయతీ తెలిపింది. గుడుంబా విక్రయాల కారణంగా కుటుంబాలు ఆర్థిక, సామాజికంగా నష్టపోతుండటంతో పాటు యువత




చెడు అలవాట్లకు బానిసలవుతున్నారని గ్రామసభలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. నోటీసులు అందుకున్న వారు వెంటనే గుడుంబా తయారీ, నిల్వ,విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని, లేనిపక్షంలో సంబంధిత ప్రభుత్వ శాఖలైన ఎక్సైజ్, పోలీసు శాఖలకు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా గ్రామ పంచాయతీ నిర్ణయించినట్లు పేర్కొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ మాట్లాడుతూ, కన్నాపూర్‌ను గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. గ్రామ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అక్రమ మద్యం వ్యాపారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. గుడుంబా విక్రయాలు కొనసాగితే సంబంధిత అధికారులతో కలిసి కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామ ప్రజలందరూ గుడుంబా నిర్మూలనకు సహకరించి భాగస్వాములు కావాలి అని విజ్ఞప్తి చేశారు.గ్రామ పంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామ పెద్దలు, మహిళలు, యువత స్వాగతిస్తూ,గుడుంబా రహిత కన్నాపూర్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# మల్కాపూర్ పరంపోగు భూముల కబ్జాలు తొలగించాలని ఎమ్మార్వోకు వినతి

**-సర్వే పూర్తయినా చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తుల ఆవేదన**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 29, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని మల్కాపూర్ గ్రామ పరిధిలోని గొగుల గుట్ట ప్రాంతంలో ఉన్న పరంపోగు భూములపై అక్రమ కబ్జాలు జరిగాయని గ్రామ రైతులు ఆరోపించారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని, కబ్జాలను వెంటనే తొలగించాలని కోరుతూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామస్తులు బోయినపల్లి మండల తహసీల్దార్



(ఎమ్మార్వో)కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. పరంపోగు భూములకు సంబంధించి అధికారులు గతంలో సర్వే నిర్వహించి హద్దురాళ్లు సైతం ఏర్పాటు చేశారని తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఆక్రమణలను తొలగించే చర్యలు చేపట్టకపోవడంతో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూమిని రక్షించి, చట్టపరమైన చర్యలు తీసుకుని అక్రమ కబ్జాలను తొలగించాలని, పరంపోగు భూమిని రైతుల అవసరాలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని విద్యుత్ సమస్యలపై జిల్లా అధికారిక యంత్రాంగం నిర్లక్ష్యం

**-కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**

**-లీగల్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ మారుపాక హరీష్..**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 29, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని విద్యుత్ సమస్యలను ఏ.ఏ.ఈ.మరియు ఏ.డి.ఈ గార్లకు గత నెల 02-05- 2026 మరియు 05-05-2026 తేదీలలో వినతి పత్రాలను అందజేసి సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరడం జరిగింది. గ్రామంలోని ముష్కం విజయ్ గౌడు ఇంటికి అతి సమీపంలో ఉన్న 100 కేవీఏ సామర్థ్యం కలిగిన రెండు ట్రాన్స్ఫార్మర్లు ఉన్న డి.పి ని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరడం జరిగింది. నీరటి బాలనర్సు



ఆర్.ఎం.పి డాక్టర్ ఇంటిముందు ఉన్న కరెంటు స్తంభం తొలగించాలని, అదేవిధంగా మారుపాక శ్రీనివాస్ ఇంటిపై నుండి వెళ్తున్న 11 కెవి విద్యుత్ తీగల తొలగించాలని, మిడిదొడ్డి బాలరాజు ఇంటికి సమీపంగా వెతుకుతున్న 11 కెవి విద్యుత్ తీగలను తొలగించాలని, సర్వేపల్లి లోని ఎస్ ఎస్ వన్ ఐరన్ డి.పి ని తొలగించి కాంక్రీట్ డి.పి. ని ఇన్స్టాల్ చేయాలని కోరడం జరిగింది. ఇట్టి సమస్యలను పలుమార్లు ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల ఎండి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. దాదాపు రెండు నెలలు గడుస్తున్నా సమస్యలకు పరిష్కారాన్ని చూపెట్టలేని దుస్థితి లో సోమవారం రోజున ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల అధికారిక యంత్రాంగం ఉందని, అధికారులు ఇప్పటికైనా వారి నిర్లక్ష్య ధోరణిని విడిచిపెట్టి ప్రజా సమస్యలకు పరిష్కారాన్ని చూపెట్టాల్సిందిగా కలెక్టర్ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లీగల్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా డైరెక్టర్ సుధామల్ల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ నవీన్, అంబేద్కర్ యువజన సంఘం యూత్ ప్రెసిడెంట్ గడ్డమీద సాయి చందు, చీఫ్ సెక్రటరీ మిడిదొడ్డి అనిల్, యువ నాయకులు అందే ఈశ్వర్, నమిలికొండ దిలీప్ పాల్గొనడం జరిగింది.

# ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ





**-విద్యార్థిగా మారి.. పాఠాలు విని**

**-విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 29, తెలంగాణ పత్రిక**

నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును వారితో కలిసి కూర్చుని పరిశీలిస్తూ.. పాఠ్యాంశం విన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తు డగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చున్నారు. పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు. పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా.. ముందుగా మెనూ పరిశీలించి.. సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి. చదువులో రాణించి.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. పరిశీలనలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో కాటేజీల నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు

**-ఉత్తర్వులు జారీ చేసిన టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్**

**పాపన్నపేట, జూన్ 29:(తెలంగాణ పత్రిక)**

రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత ఆలయం సన్నిధిలో 12 కాటేజీల నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరు చేస్తూ తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్ జీవో ఆర్టి



నెంబర్ 193 తేదీ 29.06.2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ అవసరాలు ఎకో ఫ్రెండ్లీ ద్వారా 12 కాటేజీలను ఏడుపాయల్లో నిర్మించడానికి నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ను ఆదేశించారు.

# చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు



**రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 29 తెలంగాణ పత్రిక.**

5సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితంగా కాపాడుకోవచ్చని చిలకమర్రి మహేందర్ పేర్కొన్నారు. పోలియోను తరిమికొడదాం... బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం. అంటూ పిలుపునిచ్చారు.పల్స్ పోలియో చుక్కలు పిల్లల జీవితాంతం పక్షవాతం రాకుండా రక్షణ కవచంలా కాపాడతాయని . పిల్లల చిరునవ్వులు శాశ్వతంగా ఉండాలంటే రెండు చుక్కల పోలియోతో వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందని అన్నారు ."ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ ఎన్ ఎస్ యు ఐ సెక్రటరీ ఆనంద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఆనంద్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్, కిట్టు ముదిరాజ్, సురేష్ గౌడ్, అంగన్వాడీ టీచర్ ప్రభావతి, ఆశవర్కర్ అనిత, అండాలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా

**చేగుంట 29జూన్ (తెలంగాణ పత్రిక)**

చేగుంట మండల ఇబ్రహీంపూర గ్రామంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా ప్రాథమిక సహకార సంఘం ఇబ్రహీంపూర్ ( పిఎసిఎస్) చైర్మన్ కొండల్ రెడ్డి చేత పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని సొసైటీ ద్వారా రైతులకు దీర్ఘ కాలిక పంట రుణాలు అందించి



ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి. వైస్ చైర్మన్ తనుషా. ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్. సొసైటీ డైరెక్టర్లు, బెదరమైన మల్లేశం ఉపసర్పంచి .సీఈవో పంతులు. టీ అనిల్ .సతీష్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తులు దాటుతున్న కానరాని వానలు. నేటి నుండి ఏరువాక

**-ఆరుద్ర ముగుస్తున్న అడుగంటిన జలాలు**

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 29**

చిన్న శంకరంపేట మండలంలో ఖరీఫ్ సీజన్ ముగుస్తున్న వర్షాలు కురవకపోవడంతో కరువు ఛాయలు కనిపిస్తున్నాయి.. రోహిణి మృగశిర కార్తెలు దాటిపోతున్న చినుకు జాడలేక అన్నదాతలు



అల్లాడిపోతున్నారు. ముందస్తుగా విత్తనపత్తి మొక్కజొన్న విత్తనాలు భూమిలోనే తేమ లేక ముల్కత్తకుండా పట్టిపోతున్నాయి. దీంతో వర్షానికి రైతన్నలు ఆకాశం వైపు ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇప్పటికే రైతులు దుక్కులు దున్నుకొని ఎరువులు విక్రయించి వాన కోసం ఎదురుచూస్తున్నారు. మండలంలో కురవలసిన వర్షం కురవలేదు లోటు వర్షపాతం నమోదయింది. రైతన్నలు వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆ వానదేవుని వేడుకుంటున్నారు.

## పదవీ విరమణ పొందనున్న జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ లాలు నాయక్‌ను సన్మానించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి , జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ) జనరల్ మేనేజర్ శ్రీ లాలు నాయక్ ప్రభుత్వ సేవ నుండి పదవీ విరమణ పొందనున్న సందర్భంగా, జిల్లా కలెక్టర్ ప్రజావాణి



కార్యక్రమం అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో శ్రీ లాలు నాయక్ అంకితభావంతో విధులు నిర్వహించి పరిశ్రమల అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి , జ్ఞాపిక అందజేసి పదవీ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, గిరి , జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది పాల్గొని శ్రీ లాలు నాయక్‌ను అభినందించారు.

# బీఎల్‌ఏలు, బీఎల్‌వోలతో కలిసి గ్రామంలో పర్యటించిన ఏలే మల్లికార్జున్



జుక్కల్ ఆర్సీ / (తెలంగాణ పత్రిక) జూన్ 29

నిజాంసాగర్ మండలం బంజపల్లి గ్రామంలో సోమవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఆర్ఐ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న బీఎల్ఏలు, బీఎల్‌వోలతో కలిసి కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాల ప్రాధాన్యతను వివరించి, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటరు నమోదు, వివరాల సవరణ కీలకమని అన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఫారాలు అందజేస్తున్న బీఎల్ఏలు, బీఎల్‌వోల సేవలను ఆయన అభినందించారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి, అవసరమైన వివరాలను సకాలంలో అందించి ఓటరు జాబితా సవరణను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ సమద్ , బీఎల్‌వో సాయిలు, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ప్రజాపండరి , గాండ్ల రమేష్, పసుల రాములు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్మూర్‌లో మతం రంగు పులమొద్దు

-ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



కామారెడ్డి, జూన్ 29,( తెలంగాణ పత్రికజిల్లా ప్రతినిధి)

ఆర్మూర్‌లో ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు అనవసరంగా మతం రంగు పులుముతున్నాయని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి విమర్శించారు. కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. పెర్కిట్ గ్రామంలోని పాఠశాలలో హిందూ పిల్లలకు మత మార్పిడి చేసేందుకు ఖురాన్ చదవడం, నమాజ్ చేయడం నేర్పిస్తున్నారని ఆరోపించారు. ప్రిన్సిపల్ ఇమ్రాన్ ఖాన్‌కు ఐఎస్ఐతో సంబంధాలు ఉన్నాయని, తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా నమాజ్ చేయిస్తున్నారని పేర్కొన్నారు. విదేశీ సంస్థల నుండి నిధులతో హిందువులను మత మార్పిడులు చేయాలని కుట్ర పన్నుతున్నారని అన్నారు. హైదరాబాద్ నుండి కొందరు గుండాలు ఆర్మూర్‌లోకి వచ్చి గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. శాంతి సామరస్యాలకు పిలుపునిస్తూ ఇద్దరి మధ్య జరిగిన గొడవను కొందరు అనవసరంగా పెద్దది చేస్తున్నారని, ముస్లింలు ప్రశాంతంగా ఉండాలని కోరారు. సంఘ విద్రోహ శక్తులు గొడవలు పెట్టాలని చూస్తున్నాయని ముస్లిం పెద్దలను హెచ్చరించారు. ఆర్మూర్ లాంటి ప్రాంతాల్లో హిందువులు, ముస్లింలు కలిసి కూర్చుని సామరస్యంగా మాట్లాడుకోవాలని సూచించారు. ఆర్మూర్ ప్రజలు హిందూ ముస్లిం ఆవేశాలకు పోకుండా అన్నదమ్ములుగా మెలగాలని విన్నవించారు. మతం ముసుగు తొడిగి ఎంఐఎం గొడవలు పెడుతోందని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆరోపించారు.

# ఎస్సీ ,ఎస్టీ జర్నలిస్టులను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



కామారెడ్డి , జూన్29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల కోసం హైదరాబాద్ ఐ .అండ్. పి .ఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి సోమవారం వెళుతున్న కామారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జర్నలిస్టులను హౌస్ అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెడ్డు సాయిలు మాట్లాడుతూ జర్నలిస్టుల యొక్క న్యాయమైన డిమాండ్ల కోసం హైదరాబాద్ ఐ .అండ్.పి.ఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి బయలుదేరాక ముందే ఇండ్లలోకి పోలీసులు వచ్చి ముందస్తు హౌస్ అరెస్ట్ చేయడం అనేది హేయమైన చర్యగా భావిస్తున్నామని అన్నారు. జర్నలిస్టుల యొక్క హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్స్ , హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని మా యొక్క న్యాయమైన డిమాండ్లు సాధించుకునే వరకు పోరాడుతామని తెలిపారు. ఇలాంటి అరెస్టులకు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ భయపడే ప్రసక్తి లేదని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు ఆశన్న, బాలాజీ, సంజీవులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ప్రజావాణికి 172 దరఖాస్తుల రాక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 29, తెలంగాణ పత్రిక

ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 172 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

**డివిజన్ స్థాయి ప్రజావాణిలో..**

సిరిసిల్ల, వేములవాడలో ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సిరిసిల్ల



ప్రజావాణికి మొత్తం 12 దరఖాస్తులు రాగా, అధికారులు స్వీకరించి .సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ప్రజావాణికి మొత్తం 09 దరఖాస్తులు రాగా, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి..



సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జెడ్పీ సీఈఓ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# గుప్పెడు గుండెకు సింగరేణి గట్టి భరోసా








-గోదావరిఖనిలో తొలి క్యాథ్ ల్యాబ్‌తో కోల్ బెల్ట్ ప్రజలకు అత్యాధునిక గుండె వైద్య సేవలు.
-రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ఏడాదిలోనే ఏర్పాటైన క్యాథ్ ల్యాబ్.
-ఏటా 6 కోట్ల వ్యయం అయ్యే అవకాశం
-గుండె జబ్బు అత్యవసర చికిత్స ఇక స్థానికంగానే.
-వేలాది ప్రాణాలకు భరోసా
-కార్మిక కుటుంబాల సంక్షేమం దిశగా సింగరేణి మరో ముందడుగు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 29

దేశానికి వెలుగులు పంచే కార్మికుల ఆరోగ్య పరిరక్షణ దిశగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థకు గుండెకాయగా ఉన్న కార్మికుల హృదయాలకు గట్టి భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను రామగుండం-1 ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసింది. త్వరలో లాంఛనంగా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. సింగరేణి కార్మికులకు అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల నేపథ్యంలో సింగరేణి ఉద్యోగులు ఎక్కువగా నివసించే (దాదాపు 33 వేల మంది) గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి సంస్థ తొలి క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం విశేషం. దీంతో పెద్దపల్లి, మంచిర్యాల, కొమురమ్ భీమ్ ఆసిఫాబాద్, ప్రొఫెసర్ జయశంకర్ భూపాల పల్లి జిల్లా ల్లో నివసిస్తున్న వేలాది మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విశ్రాంత సింగరేణి ఉద్యోగులతోపాటు సమీప గ్రామాల ప్రజల హృదయాలకు సింగరేణి గట్టి భరోసాను ఇచ్చినట్లు అయింది. క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు ఎందుకు గుండె సమస్య అన్నది నేడు వయో భేదం లేకుండా ప్రతీ ఒక్కరూ ఎదుర్కొంటున్న అతి ప్రాణాంతక జబ్బు. ఇది ఎప్పుడు వస్తుందో అంచనా వేయడం కష్టమే కానీ, ఈ సమస్య తలెత్తిన తొలి గంట అత్యంత కీలకమని వైద్యులు పేర్కొంటారు. దీన్ని గోల్డెన్ అవర్‌గా పేర్కొంటారు. ఈ సమయంలో సత్వరమే చికిత్స అందించగలిగితే విలువైన ప్రాణాలను కాపాడవచ్చు. అయితే సింగరేణి విస్తరించిన ప్రాంతాల్లో కంపెనీ ఆధ్వర్యంలో అనేక ఆధునిక వైద్య సౌకర్యాలు గల ఏరియా ఆసుపత్రులు ఉన్నప్పటికీ అందులో కార్డియాక్ సంబంధిత సేవలు పరిమిత స్థాయిలో ఉన్నాయి. ఇప్పటి వరకు గుండెపోటు వచ్చిన రోగులను హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి సుదూర నగరాలకు తరలించాల్సి వచ్చేది. ఆ సుదీర్ఘ ప్రయాణంలో అమూల్యమైన "గోల్డెన్ అవర్" (రక్షించదగిన తొలి గంట) వృథా అవుతుండేవి. ఈ నేపథ్యంలోనే గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ ను సింగరేణి ఏర్పాటు చేసింది. ప్రాణాలను కాపాడే 'గోల్డెన్ అవర్' వైద్యం గుండెపోటు వచ్చిన తొలి గంట అత్యంత కీలకం. అదే సమయంలో యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందితే రోగి ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. ఈ అత్యవసర సేవల ప్రాధాన్యతను గుర్తించిన సింగరేణి యాజమాన్యం, అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా అత్యాధునిక సాంకేతికతతో ఈ క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసింది. బొగ్గు బెల్ట్ ప్రజలకు సకాలంలో, తక్కువ వ్యవధిలోనే అత్యుత్తమ వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. కార్మికుడి ఆరోగ్యమే సంస్థ సంపద కార్మికుల ఆరోగ్యం కోసం సింగరేణి సంస్థ ఏటా 300 కోట్ల రూపాయలకు పైగా వెచ్చిస్తోంది. ముఖ్యంగా కార్పోరేట్ ఆసుపత్రుల రెఫరల్స్ కోసమే అధిక మొత్తం నిధులను కేటాయిస్తోంది. గత ఏడాది మాత్రమే హృద్రోగ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సుమారు 3,000 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి, బెల్లంపల్లి, రామగుండం, రామకృష్ణాపూర్ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌తో పాటు ఇతర నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది. అయితే గుండె జబ్బుల విషయంలో ప్రతీ నిమిషయం విలువైనదే కావడంతో లక్షల రూపాయలు వెచ్చించడం కంటే సకాలంలో అత్యాధునిక చికిత్స అందించడం ద్వారానే ప్రాణాలను కాపాడవచ్చనే దృఢ సంకల్పంతో సింగరేణి యాజమాన్యం గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. మరో మారు కార్మిక సంక్షేమంలో సింగరేణి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఈ ముందడుగు ద్వారా మరోసారి నిరూపించింది. ఉత్తర తెలంగాణకు లభించిన వరం గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొత్తం 7890 చదరపు అడుగుల విస్తీర్ణంలో సింగరేణి కార్డియాలజీ విభాగం ఉంటుంది. ఇందులో 5 బెడ్ల సామర్థ్యం గల ఇంటెన్సివ్ కార్డియాక్ కేర్ యూనిట్, 10 బెడ్ల సామర్థ్యం తో ఇంటెన్సివ్ కేర్ యూనిట్, ప్రత్యేక గదులతో ఔట్ పేషెంట్ బ్లాక్ ఉంటాయి. గోదావరిఖని, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, పెద్దపల్లి, భూపాలపల్లి, మంథని తదితర పరిసర ప్రాంతాలతో పాటు మొత్తం కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ప్రజలకు ఈ క్యాథ్ ల్యాబ్ ఎంతో ఉపయోగపడనుంది. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో ఏర్పాటు చేసిన క్యాథ్ ల్యాబ్ కోసం ఏడేళ్లలో సింగరేణి సంస్థ దాదాపు 50 కోట్ల ఖర్చును భరించనుంది. అలాగే సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ టారిఫ్‌ల మేరకు అతి తక్కువ ఖర్చుతో స్థానికులకు కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించే సౌకర్యాన్ని కల్పించింది. ప్రతీ నెల దాదాపు 3 వేల మందికి పైగా ఈ సేవలను వినియోగించుకుంటారని అంచనా. అయితే ఇక్కడ క్యాథ్ ల్యాబ్ ఉన్న బెడ్ల సామర్థ్యంలో 50 శాతం సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విశ్రాంత సింగరేణీయులకు రిజర్వు చేయడం జరుగుతుంది. గోదావరిఖని క్యాథ్ ల్యాబ్ లో సేవలు

**-ఈ క్యాథ్ ల్యాబ్‌లో గుండెకు సంబంధించిన అత్యాధునిక పరీక్షలు చికిత్సలు అందుబాటులో ఉంటాయి:**


-రక్తనాళాల పరీక్షలు: గుండె నరాల్లో బ్లాక్‌లను గుర్తించే పరీక్షలు.
-యాంజియోగ్రామ్ & యాంజియోప్లాస్టీ: గుండెపోటు తీవ్రతను అంచనా వేసి, తక్షణ ఉపశమనం కలిగించే చికిత్సలు.
-స్టెంట్ అమరిక: ప్రాణాపాయం నుండి రక్షించే స్టెంటింగ్ ప్రక్రియలు.
-ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ: అనుభవజ్ఞులైన కార్డియాలజిస్టులు, ప్రత్యేక శిక్షణ పొందిన వైద్య సిబ్బందితో నిరంతర సేవలు.

స్థానికంగానే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడం ద్వారా విలువైన ప్రాణాలకు భరోసా కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం ఈ క్యాథ్ ల్యాబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఇక సుదూర ప్రాంతాలకు తరలించకుండా, ఇకపై గోల్డెన్ అవర్‌లోనే అత్యవసర చికిత్స అందించడం ద్వారా వేలాది మంది ప్రాణాలను కాపాడే కేంద్రంగా గోదావరిఖని క్యాథ్ ల్యాబ్ నిలవనుందని ఆయన పేర్కొన్నారు.

# T News రిపోర్టర్ ప్రసాద్ రెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరైన జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 29, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ౨ చీవఃం రిపోర్టర్ ప్రసాద్ రెడ్డి నూతనంగా నిర్మించుకున్న గృహంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి హాజరై ప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన గృహం సుఖసంతోషాలతో,



ఆయురారోగ్యాలతో, అభివృద్ధితో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాలకొండ రాఘవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొని ప్రసాద్ రెడ్డి కుటుంబానికి అభినందనలు తెలిపారు.

# బీసీ ఎగ్జిబిషన్-కం-సేల్‌లో పాల్గొనేందుకు చేతివృత్తుల కళాకారుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 29, తెలంగాణ పత్రిక



తెలంగాణ మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న లి“బీసీ ఎగ్జిబిషన్-కం-సేల్”లిలో పాల్గొనేందుకు జిల్లాలోని అర్హులైన బీసీ సంప్రదాయ చేతివృత్తుల కళాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జూలై 16 నుంచి 26వ తేదీ వరకు హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం లేదా ఐమాక్స్ గ్రౌండ్స్ వేదికగా ఈ ప్రదర్శన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సంప్రదాయ చేతివృత్తుల కళాకారులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో పాటు, తాము తయారు చేసే ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేందుకు ఈ ఎగ్జిబిషన్ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు.ప్రదర్శనకు ఎంపికైన కళాకారులకు స్టాల్ కేటాయించడంతో పాటు భోజనం, వసతి సౌకర్యాలను ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు అవసరమైన ఒక వైపు రవాణా ఖర్చులను కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.జిల్లాలోని కుమ్మరి, మేదరి, కమ్మరి, వడ్రంగి, పద్మశాలి, గౌడ తదితర బీసీ సంప్రదాయ చేతివృత్తుల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఆసక్తి గల కళాకారులు తమ పేరు, పూర్తి చిరునామా, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, వృత్తి వివరాలు, ప్రదర్శించదలచిన ఉత్పత్తుల వివరాలు దరఖాస్తులో పొందుపరచాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను జూలై 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్‌లోని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.మరిన్ని వివరాల కోసం కార్యాలయ పనివేళల్లో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సౌజన్య తెలిపారు.

# భక్తి శ్రద్ధల నడుమ శ్రీ రేణుకా ఎల్లమ్మ వార్షికోత్సవాలు.. రెండో రోజు ఘనంగా నిర్వహణ







**-రేణుకా ఎల్లమ్మకు ఒడిద్యం సమర్పించిన భక్తులు.. వైభవంగా కల్యాణ మహోత్సవం**

**-హోమం, ఎల్లమ్మ కల్యాణం, అన్నదానంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న రేణుకా ఎల్లమ్మ ఆలయం**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 29 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో జరుగుతున్న 11వ వార్షికోత్సవాల సందర్భంగా రెండో రోజు ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపి, సంప్రదాయబద్ధంగా ఒడిద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తుల నామస్మరణలు, మంగళవాయిద్యాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవాల రెండో రోజు కావడంతో పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మహిళలు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అమ్మవారి వార్షికోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నామని పేర్కొన్నారు. ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు గౌడ సంఘం ప్రతినిధులు, యువకులు, మహిళలు విశేషంగా కృషి చేశారు. రెండో రోజు ఉత్సవాలు భక్తుల రద్దీ, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అత్యంత ఘనంగా సాగాయి.వెల్దుర్తి గౌడ సంఘం నాయకులు తెలిపారు

# ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 28 తెలంగాణ పత్రిక.



ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మి, ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని . సూచించారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయిస్తామని తెలిపారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిప్రజలకు విజ్ఞప్తి చేశారు.చౌదర్ గూడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ,ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్,వార్డు సభ్యులు కుమ్మరి అరుణ, మామిళ్ళ సబిత మల్లేష్ , బక్క రాజు, మచ్చలం మోహన్ రావు,అంగన్వాడీ టీచర్ అమూల్య ఆశా వర్కర్ కళమ్మ,గ్రామస్తులు తాళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మధ్య మానేరు, ఎగువ మానేరు జలాశయాలు, అన్నపూర్ణ రిజర్వాయర్‌లలో రెండు నెలల పాటు చేపల వేట నిషేధం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 29, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మధ్య మానేరు జలాశయం, ఎగువ మానేరు జలాశయం మరియు అన్నపూర్ణ రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లోని లైసెన్స్‌దారులకు జిల్లా మత్స్యశాఖ అధికారులు కీలక ప్రకటన విడుదల చేశారు. డైరెక్టర్, మత్స్యశాఖ, హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు 2026 జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు రెండు నెలల పాటు ఆయా జలాశయాల్లో చేపలు పట్టడం నిషేధించినట్లు తెలిపారు.చేపలు అండ విసర్జన చేసే కాలంలో వాటి సంతతిని పెంపొందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. దీని వల్ల జలాశయాల్లో చేపల సంఖ్య పెరిగి, భవిష్యత్తులో మత్స్యకారులకు అధికంగా చేపల వేటకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.ఈ నిషేధ కాలంలో మధ్య మానేరు జలాశయం, ఎగువ మానేరు జలాశయం, అన్నపూర్ణ రిజర్వాయర్లలో చేపలు పట్టడం, చేపలు విక్రయించడం పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు.లైసెన్స్‌దారులు, వివిధ ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తమ సంఘాల పరిధిలోని సభ్యులు, మత్స్యకారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు.అలాగే ఆయా జలాశయాల పరిధిలోని గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, గ్రామ సిబ్బంది దండోరా ద్వారా గ్రామ ప్రజలకు, మత్స్యకారులకు, లైసెన్స్‌దారులకు సమాచారం అందించాలని సూచించారు.నిషేధ కాలంలో ఎవరైనా జలాశయాల్లో లేదా పరిసర ప్రాంతాల్లో చేపల వేటకు పాల్పడితే వారి వలలు, తెప్పలు, ఇతర వేట పరికరాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం



కామారెడ్డి, జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని ఇంద్ర చౌక్ వద్ద సోమవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం భాగంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దోమకొండకు వచ్చిన సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం శీతలవస్తులు ఉందని వినతిపత్రం అందజేయగా స్పందించిన ప్రభుత్వ సలహాదారు సభ్యులని ప్రభుత్వం ద్వారా రెండు కోట్ల 25 లక్షల తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,సీతక్క కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ గా ముకుంద రెడ్డి




కామారెడ్డి , జూన్29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, జిల్లా మద్య నిషేధ కమిటీ అధికారిగా విధులు నిర్వర్తించిన హనుమంతరావు మల్కాజిగిరి కి బదిలీ కాగా ఆయన స్థానంలో ముకుంద రెడ్డి బదిలీపై కామారెడ్డి జిల్లాకు వచ్చారు ఎమ్మెల్యేలకు పదవి బాధ్యతలు చేపట్టారు.

## గుండారంలో నూతన పెట్రోల్ పంపు ప్రారంభం

**-డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వినోద్‌కు అభినందనలు తెలిపిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్**



కామారెడ్డి, జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గుండారం గ్రామంలో కామారెడ్డి జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వినోద్ తమ సొంత గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపును ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథిగా పాల్గొన్నరు. అనంతరం వినోద్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాభివృద్ధికి తోడ్పడే ఇటువంటి వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాయని అన్నారు.

## పుష్పలంకరణ వేడుకలో హాజరైన వాడబలిజ సేవా సంఘం నాయకులు

వాజేడు తెలంగాణ పత్రిక జూన్ 29



వాజేడు మండల పరిధిలోని ధర్మవరం(అయ్యవారి పేట)లో సోమవారం తోట సమ్మయ్య. సమ్మక్క దంపతుల కుమార్తె నవ్యశ్రీ ల పుష్పలంకణ వేడుకలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొల్లె ఆదినారాయణ .జిల్లా ఉపాధ్యక్షులు గార తిరుపతి .మండల ఉపాధ్యక్షులు తునూరు రఘుబాబు .తోట. ఆదినారాయణ పానేం సురేష్ గౌరారపు సర్వేశ్వరావు బొల్లె వినోద్ కొప్పుల యశ్వంత్ బొల్లె విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికే ఆదర్శంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

**-బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్**



**పెద్దపల్లి,ప్రతినిది జూన్ 29 ( తెలంగాణ పత్రిక ):**

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించడం జిల్లాకు గర్వకారణమని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డి. శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యులు మనుషుల రూపంలో ఉన్న దేవుళ్లని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అవార్డులు సాధించి, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష, జిల్లా ఉపాధ్యక్షుడు కొండి సతీష్, మహిళా కన్వీనర్ సిరవేని స్వప్న, కోమటిపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీతో ఘన స్వాగతం

**-కాంగ్రెస్ జెండా ఆవిష్కరణతో గాంధారిలో నూతన పార్టీ కార్యాలయం ప్రారంభం**




**కామారెడ్డి, జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి మండలంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ,కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, గజమాలతో ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో గాంధారి మండలం కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహంతో మార్మోగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. పార్టీ జెండాకు వందనం చేసి, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి జై అంటూ నినాదాలు చేస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యాలయం పార్టీ కార్యకర్తలకు సమన్వయ వేదికగా, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా కేంద్రంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంలో ఈ కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలల సంరక్షణ కై అన్ని డిపార్ట్మెంట్లు సమన్వయంతో పని చేయాలి

**-ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 29**

జనవరి 1వ తారీఖు నుండి నెల రోజుల పాటు నిర్వహించబడే ఆపరేషన్ ముస్కాన్ -12 వ విడత కార్యక్రమంపై కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం కాన్ఫరెన్స్ హాల్ నందు అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ,చైల్డ్ హెల్ప్ లైన్1098, కైలాష్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఎన్జీవో,విద్యాశాఖ, వైద్య శాఖ,కార్మిక శాఖకి చెందిన అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరై ఆపరేషన్ ముష్కన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఆపరేషన్ స్మైల్ ఌ ముస్కాన్ భారతదేశ వ్యాప్తంగా తప్పిపోయిన పిల్లలను, భిక్షాటన చేయుచున్న పిల్లలను, నిరాదరణ కలిగిన పిల్లలకు, బాల కార్మికులను సంరక్షించే ప్రాథమిక ఉద్దేశాలతో నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమం వలన బాది తులైన పిల్లల్ని సంరక్షించి వారి కుటుంబాలకు అప్ప గించడం జరుగుతుందని. ఈ సంవత్సరము 12 వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జులై 1 తారీకు నుంచి 31వ



తారీకు వరకు జిల్లా పరిధిలో నిర్వహిస్తు బాలల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా పోలీస్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని,అంతేగాక హాజరైన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచనలు చేశారు. కొత్తగూడెంజిల్లా పరిధిలో ఎవరైనా 18 సంవత్సరాలలోపు పిల్లల్ని హింసించిన ,భిక్షాటన చేపించిన ,పిల్లల్ని బాల కార్మికులు గా మార్చిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో నందు కొత్తగూడెం డిసిఆర్బి డిఎస్పి మల్లేష్ స్వామి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ లెనినా స్వర్ణలత, డీసీపీవో హరి కుమారి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ రాము,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ నాగరాజు, శాస్త్రి, ఏసుపాదం, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డిస్టిక్ కో ఆర్డినేటర్ సైదులు, కేఎస్సిఎఫ్ కో ఆర్డినేటర్ రాజేష్, మరియు కమిటీ మెంబెర్స్, ఎస్సైలు రమాదేవి, రాంబాబు, రామ్మూర్తి, రావూఫ్, వెంకన్న, సారంగపాణి, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ,జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం లో సోమవారం వ్యాదుల నివారణ కమిటీ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియాసిస్ వంటి దోమల ద్వారా సంక్రమించే వాహక వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాత టైర్లు, పగిలిన కుండీలు, కొబ్బరి చిప్పలు, ఖాళీ పాత్రలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలని, ఓవర్‌హెడ్ ట్యాంకులు, సంప్‌లకు బిగుతైన మూతలు అమర్చాలని సూచించారు. దోమతెరలు, కిటికీలకు మెష్‌లు ఉపయోగించాలని, అవసరమైన చోట గాంబూసియా చేపలను నీటి వనరుల్లో వదిలి దోమల లార్వా నియంత్రణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి శు క్రవారం 'డ్రై డే' పాటించి ఇంట్లోని నీటి నిల్వ





పాత్రలను ఖాళీ చేసి శుభ్రపరచి ఆరబెట్టి తిరిగి నింపుకోవాలని సూచించారు. కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, మురుగు కాలువలు తదితర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని, డెంగ్యూ అనుమానం ఉన్నప్పుడు వైద్యుల సూచన లేకుండా ఆస్పిరిన్, బ్రూఫిన్, ఇబుప్రొఫెన్ వంటి మందులు వాడరాదని హెచ్చరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసి వాహక వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. పాఠశాల ప్రాంగణాలను పరిశు భ్రంగా ఉంచి విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని సూచించారు. వాహక వ్యాధుల నివారణకు సంబంధించి ప్రభుత్వం సూచించిన కార్యాచరణను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించి, ముందస్తు రక్త పరీక్షలు, ఆరోగ్య శిబిరాలు, లార్వా నిర్మూలన, ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రేయింగ్ వంటి చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే మలేరియా, డెంగ్యూ వంటి వాహక వ్యాధులను పూర్తిగా నివారించగలమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లు విక్టర్, ఎన్.విగిరి, డి ఎం అండ్ హెచ్ ఓ, తదితరులు ఉన్నారు.

## లడఖ్‌లోని కైగర్ రి పర్వతాన్ని అధిరోహించిన కామారెడ్డి గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థినిని సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి , జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**


కామారెడ్డి పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థి విస్లావత్ బన్నీ లడఖ్ ప్రాంతంలోని 6,100 మీటర్ల ఎత్తైన కైగర్ రి పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించి విశేష ప్రతిభ కనబరిచాడు. బన్నీ జూన్ 14న పర్వతారోహణను ప్రారంభించి, జూన్ 19 ఉదయం 8 గంటలకు శిఖరాన్ని చేరుకున్నాడు. శిఖరంపై భారత జాతీయ త్రివర్ణ పతాకంతో పాటు తెలంగాణ గిరిజన సంక్షేమ విద్యాసంస్థల సొసైటీ కళాశాల ఫ్లెక్సీని ప్రదర్శించి తన దేశభక్తిని, కళాశాలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడు. కామారెడ్డి జిల్లా



రాజంపేట మండలం ఎల్లాపూర్ తండాకు చెందిన ఇస్లావత్ బన్నీ గతంలో కిలిమంజారో, కాంగ్ యత్సే పర్వతాలను కూడా అధిరోహించి తన సత్తా చాటుకున్నాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన బన్నీ ఈ ఘనత సాధించడం పట్ల అతని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశం మందిరం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం విద్యార్థిని అభినందించి, శాలువతో సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ, బన్నీ సాధించిన విజయం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. అతను భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ అతని విజయాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. శ్రీనివాస స్వామి పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీలో అక్రమాలపై విచారణ జరపాలి





**-అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేయాలి: మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ**

**కొత్తగూడెం, జూన్ 29: తెలంగాణ పత్రిక**

జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో చోటుచేసుకున్నాయని వస్తున్న ఆరోపణలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన నిజమైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత లోపించిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ నిరంతరం విధులు నిర్వహిస్తున్న పలువురు అర్హులైన జర్నలిస్టులకు కార్డులు మంజూరు కాకపోగా, తగిన ప్రమాణాలు లేని కొన్ని సంస్థలకు కార్డులు జారీ అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించిన అర్హతలు, నిబంధనలు పాటించారా లేదా అనే అంశంపై నిష్పాక్షిక విచారణ చేపట్టాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా కార్డులు మంజూరు అయినట్లు తేలితే వాటిని రద్దు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అన్యాయానికి గురైన అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. భవిష్యత్తులో అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పాల్వంచ దుర్గ కోరారు. అదేవిధంగా జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) కార్యాలయానికి వినతిపత్రం అందించేందుకు వెళ్లగా ఉదయం 11.20 గంటలు దాటినా కార్యాలయంలో ఉద్యోగుల సీట్లు ఖాళీగా కనిపించాయని ఆమె పేర్కొన్నారు. అత్యవసర పనుల కోసం వచ్చిన ప్రజలు, జర్నలిస్టులు సంబంధిత అధికారులు అందుబాటులో లేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఓటరు జాబితాలో మన పేరు ఉందో లేదో పరిశీలించడం ప్రతి పౌరుడి బాధ్యత





-స్పెషల్ ఇంటెన్స్యూ రివిజన్ (సర్) ఓటు మ్యాపింగ్ నీ పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 29.

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి, నానక్‌రామ్‌గూడ, ఖాజాగూడ ప్రాంతాల్లో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ వి. గంగాధర్ రెడ్డి బీఎల్ఓలు, బీఎల్ఏలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఓటర్ల మ్యాపింగ్, ఎమ్యూనరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. చనిపోయిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్లను గుర్తించి తొలగించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

అదే సమయంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత కలిగిన యువతకు కొత్త ఓటు నమోదు చేసే అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రతి కుటుంబం బీఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా తీసుకొని, తమ వివరాలను పూర్తిగా, సక్రమంగా నమోదు చేసి తిరిగి అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ స్వయంగా పరిశీలించుకోవడం ప్రజాస్వామ్య పట్ల ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా నిజమైన ఓటర్లను గుర్తించడం, కుటుంబాల వారీగా ఓటర్ల మ్యాపింగ్ నిర్వహించడం, కొత్త ఓటర్లను చేర్చడం, అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేయడం జరుగుతుందని తెలిపారు. నాయకులు, బీఎల్ఏలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలు ఈ సవరించిన ఓటరు జాబితా ఆధారంగానే నిర్వహించబడనున్నందున ప్రతి బూత్‌లో బీజేపీ కార్యకర్తలు, బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి బీఎల్ఓలతో కలిసి ఇంటింటికీ వెళ్లాలని సూచించారు. పాత ఓటరు జాబితాలను పరిశీలిస్తూ ప్రతి ఇంటిని మ్యాపింగ్ చేసి, చనిపోయిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్లను గుర్తించి తొలగించే ప్రక్రియకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం జూలై 24వ తేదీ వరకు కొనసాగనున్నందున ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా ఇందులో భాగస్వామి కావాలని, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం గంగాధర్ రెడ్డి బీఎల్ఓలు, బీఎల్ఏలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎమ్యూనరేషన్ ఫారాలను పంపిణీ చేస్తూ, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్,కిషన్ గోలి, ప్రసాద్, సుమన్, రాకేష్, హెరాన్, అంబన్,అరుణ్ గౌడ్, సుధాకర్, రాజేష్, నిర్మల, భారతి, అరుణ్,బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జులై 1న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

-పేదలకు ఇంటి స్థలాలు ఇంటి పట్టాలు వెంటనే ఇవ్వాలి.

-టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 29.

రాష్ట్రంలో లక్షలాది మంది పేదలు సొంత ఇంటి స్థలం, ఇంటి పట్టా కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. భూమి లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని రామకృష్ణ మండిపాడారు . శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కి ఎన్నోసార్లు వినతి పత్రాలు అర్జీలు పెట్టుకున్న పేద ప్రజలు అధికంగా ఉన్నారు. వారికి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు



మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ చలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కార్యక్రమం నిర్వహిస్తుంది శేరిలింగంపల్లి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి ఒకవైపు పేదలకు ఇళ్ల నిర్మించుకునేందుకు స్థలం లేదని, మరోవైపు ప్రభుత్వ భూములు కార్పొరేట్ సంస్థలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్న తీరు తీవ్రంగా ఖండించదగినది. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఇంటి స్థలాలు -- ఇంటి పట్టాలు సాధించుకునేందుకు జులై 1న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని ఇల్లు లేని ప్రజలు, నిరుపేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి. ప్రజల హక్కుల కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం, ఇంటి పట్టా మంజూరు చేయాలని, ఖాళీ ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృత మైన ప్రజా ఉద్యమాలు భూ పోరాటాలు చేపడతామని హెచ్చరిస్తున్న. టి రామకృష్ణ పేదల హక్కుల కోసం పోరాటమే మార్గం! జులై 1 కలెక్టరేట్ ముట్టడి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి!

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

-జులై 1న కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయాలి.

-సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 29 ( తెలంగాణ పత్రిక )

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ పెద్దపల్లి మండల సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలకు స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అలాగే ఎలాంటి స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని చెబుతూనే మరోవైపు వరంగల్లో ఇండ్లులేని పేదల గుడిసెలు వేసుకుంటే కాంగ్రెస్



వాటిని తొలగించడం దుర్మార్గమైన చర్య అని దీనిపైన రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో జూలై 1న కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందని జిల్లాలోని ప్రజలందరూ కలెక్టరేట్ ముట్టడికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇరాన్ అమెరికా యుద్ధాన్ని ఆపలేని అసమర్ధత ప్రధాని మోదీ అని, ప్రధాని మోది ట్రంప్ కు భయపడుతు న్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, కొందరు బిజెపి నాయకులు బెంగాల్ తరహా లోనే ఎస్ఐఆర్ ప్రక్రియ చేపడతామని చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమని, తెలంగాణలో ఒక్క ఓటు కూడా పోకుండా ఎస్ఐఆర్ నిర్వహించాలని అధికారులను డిమాండ్ చేశారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వంపై మతోన్మాదానికి వ్యతిరేకంగా సిపిఐ పార్టీ వామపక్షాలు కలిసి పోరాటం చేస్తాయని ఆయన తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పెద్దపెల్లి మండల అధ్యక్షులు రమేష్ వినతి పత్రం అందించగా త్వరలోనే ఈ విషయమై మంత్రులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి సునీల్ సిపిఐ కార్పొరేటర్ మార్క్యాపూర్ సూర్య, పెద్దపల్లి మండల పట్టణ కార్యదర్శులు రమేష్, నవీన్, కల్లేపల్లి రవి, జింక విటల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బాలసాని లెనిన్, జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల క్రితం తదితరులు పాల్గొన్నారు.

# నిధులు దుర్వినియోగం చేసిన సర్పంచి పై చర్యలు తీసుకోవాలి

-తప్పుడు బిల్లులకు బిల్లులు మంజూరు చేసిన అధికారులు

ఆత్మకూరు జూన్ 29,( తెలంగాణ పత్రిక):

అభివృద్ధి పనులు చేయకుండా పంచాయతీ తీర్మానాలు లేకుండా 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం చేసి తప్పుడు బిల్లులు సృష్టించి నిధులను దోచుకున్న పెద్దాపూర్ సర్పంచ్ ఎలుకటి రవి,ఉపసర్పంచ్ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ లపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని సోమవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.అంతరం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన సర్పంచ్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ వ్యక్తిగత ఖాతాకు నిధులు మళ్లించుకున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులు చేయకుండా అధికారులు బిల్లులు ఎలా మంజూరు చేస్తారని మండిపడ్డారు.వార్డు మెంబర్లు ఏలకాటి బాలరాజు, గోనె దామోదర్, గోనె రమ, లింగంపల్లి సమత, కోరుకొప్పుల నాగలక్ష్మి, గ్రామస్థులు వేల్పుల సురేష్, లకిడే శివరాం, లింగంపల్లి అనిల్, మోతే రమేష్, గోనె మధుకర్, తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాలలకు చేరుతున్న డ్యూయల్ డెస్కులు



కామారెడ్డి ,జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కె.పి రాజారెడ్డి జనసేన ట్రస్ట్ ఆధ్వర్యంలోకామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి తమ సొంత ఖర్చుతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డ్యూయల్ డెస్కుల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. సోమవారంబిబిపెట్ మండలంలోని బిబిపెట్ పట్టణ , తుజాల్ పూర్ శేరి బిబిపెట్ గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డ్యూయల్ డెస్కులు అందజేయబడ్డాయి. ప్రతి విద్యార్థి గౌరవంగా కూర్చొని చదవాలి... ప్రతి ప్రభుత్వ పాఠశాల మెరుగైన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందాలి అనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమం నిరంతరం కొనసాగు ఉందని పార్టీ నాయకులు తెలిపారు.

## కామారం తండాలో ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్టలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 29

ఆంజనేయ స్వామి అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,, అన్నారు. సోమవారం చిన్నశంకరం పేట మండలం కామారం తండాలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి అనుగ్రహించి కరువు నివారించీ వర్షాలు సమృద్ధిగా కురిపించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని తెలిపారు. స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు . స్వామి వారి అనుగ్రహం భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి జరగాలని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష రూపాయలు ఆలయ నిర్మాణానికై విరాళం ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సర్పంచ్ హ లావత్ మోహన్ నాయక్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి మాజీ జెడ్పిటిసి రమణ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి మేడిగణేష్ తిగుళ్ల బిక్షపతి (గుడ్డు) అరుణ ప్రభాకర్ ముత్తిగళ్ల రామచంద్రం రాజాసింగ్ వినోద్ కుమార్, రాము నాయక్, తారా చంద్ నాయక్, తోపాటు తాండ వాసులు పాల్గొన్నారు.

## డగ్స్ రహిత సమాజమే లక్ష్యం

-మంగపేటలో భారీ అవగాహన ర్యాలీలిలి

మంగపేట , జూన్ 29:(తెలంగాణ పత్రిక)



నేటి యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడి, ఆరోగ్యకరమైన మరి యు సురక్షితమైన సమాజాన్ని నిర్మిం చాలనే లక్ష్యంతో మంగ పేట పోలీసులు కమలాపురంలో అవగాహన ర్యాలీని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. కమలాపురం గవర్నమెంట్ హై స్కూల్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, ప్రధాన రహదారుల గుండా నినాదాలతో సాగి అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి సిఐ సూర్య ప్రకాష్ మరియు ఎస్ఐ టీవీ ఆర్ సూరి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సిఐ సూర్య ప్రకాష్ మరియు ఎస్ఐ టీవీ ఆర్ సూరి మాట్లాడుతూ, నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే తీవ్ర అనర్థాలను, సామాజిక దుష్ప్రభావాలను వారు ఈ సందర్భంగా విద్యార్థులకు, స్థానిక ప్రజలకు వివరించి చైతన్యపరిచారు. పోలీసు సిబ్బందితో పాటు, పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు అక్రమ రవాణాను అరికట్టడమే ధ్యేయంగా సాగిన ఈ ర్యాలీలో, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని వారు సూచించారు. సమాజ హితం కోరే ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్య రహిత సమాజం కోసం బాధ్యతాయుతంగా కృషి చేస్తామని, ఇటువంటి వ్యసనాలకు ఎల్లప్పుడూ దూరంగా ఉంటామని ఈ సందర్భంగా పలువురు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం స్థానికంగా ఎంతో స్ఫూర్తిని నింపింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# కామారెడ్డిఆర్.కె. కళాశాలలో ఘనంగా 'మై భారత్' అవగాహన సదస్సు




కామారెడ్డి, జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

స్థానిక ఆర్.కె. కళాశాలలో సోమవారం "మై భారత్" పోర్టల్ రిజిస్ట్రేషన్ల ప్రాముఖ్యత మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్.కె. సంస్థల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి "మై భారత్" తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ అన్వేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువతకు సువర్ణావకాశం.. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ,యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలు, జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ప్రతి విద్యార్థి "మై భారత్" పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.మత్తుకు దూరంగాప్రగతి వైపు కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల యువజన అధికారి రమేష్ కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ మాట్లాడుతూడ్రగ్స్ వాడకం యువత జీవితాలను, భవిష్యత్తును ఎలా నాశనం చేస్తుందో వివరించారు. డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక దుష్ప్రభావాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. యాంటీ-డ్రగ్స్ ప్రతిజ్ఞ ఎక్సైజ్ సీఐ సంపత్, ఎస్ఐ రచన మరియు పోలీస్ సిబ్బంది సమక్షంలో విద్యార్థులందరితో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, సమాజం నుండి డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రీ ప్రైమరీ స్కూళ్లలో విద్యార్థుల శాతం పెరగాలి



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 29

ఫ్రీ ప్రైమరీ పాఠశాలల ఏర్పాటుతో అంగన్వాడి కేంద్రాలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని సర్పంచ్ ధనావత్ మంజుల సౌమ్య నాయక్అధికారులకు సూచించారు. సోమవారం చిన్న శంకంపేట మండలం పరిధిలోని జంగరాయి తాండ గ్రామంలో ఫ్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న చిన్నారులను ఫ్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకురావద్దని సూచించారు. అలా తీసుకువస్తే అంగన్వాడి కేంద్రాలు నిర్వీర్యం అవుతాయని అభిప్రాయపడ్డారు. కాంప్లెక్స్ హెచ్ఎం మనీష్ రెడ్డి మాట్లాడుతూ,ఫ్రీ ప్రైమరీ పాఠశాలలు విజయవంతంగా కొనసాగాలంటే విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి బోధన చేస్తూ వారి ఆలనా పాలన చూసుకోవాలన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు నాలుగు సంవత్సరాలు నిండిన చిన్నారులను ఫ్రీ ప్రైమరీ పాఠశాలలకు పంపించాలని కోరారు. అనంతరం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉప సర్పంచ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సౌజన్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ వార్డు సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో మద్య నిషేధం గ్రామస్తుల తీర్మానం

కామారెడ్డి ,జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు ామస్తులందరూ సోమవారం ఐక్యంగా ఏర్పడి తీర్మానం చేసి ఎక్సైజ్ సీఐ సివిల్ ఎస్సై లకు రాతపూర్వకంగా నత్ప్రక్రమాంబ చేశారు. గ్రామం లో మద్యపాన నిషేధంకు గ్రామస్తులు కట్టుబడి ఉందామని గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే నా పలువురు నిరుపేదలు రైతు కూలీల మద్యం కృపానిసలు కుటుంబ కలహాలు సృష్టిస్తూ ఆర్థికంగా కృంగిపోతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో అందరి కోరిక మేరకు మద్య నిషేధం విధిస్తున్నట్లు గ్రామస్తులందరూ సంతకాలు చేసిన పత్రాలను అధికారులకు అందజేశారు. గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించకుండా అనుమతులు ఇవ్వకూడదని అధికారులకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.

# బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షునికి దిల్‌సే లయన్స్ అవార్డు ప్రదానం

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 29.




కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని లయన్స్ క్లబ్ బీర్కూర్ అధ్యక్షులు సితాలే రమేష్ ఆధ్వర్యంలో జూలై 1 నుండి 2025 సంవత్సరం నుండి జూన్ నెల 29వ 2026 సంవత్సరం వరకు 302 సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఆ సేవలను గుర్తించి బీర్కూర్ లయన్స్ క్లబ్ వారికి హైదరాబాదులో నిర్వహించిన దిల్ సే లయన్స్ అవార్డుల పండగ శుభ సందర్భంగా 320డీ లయన్స్ క్లబ్ లు 140 సంస్థలు పాల్గొనగా, బీర్కూర్ లయన్స్ క్లబ్ కమిటీ వారికి తొమ్మిది అవార్డులను అందజేయడం జరిగిందన్నారు. రమేష్ ఎక్సెంట్ అధ్యక్షునిగా ఉంటూ బెస్ట్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ లయన్స్ క్లబ్ గా గుర్తింపు పొందడం, హౌస్ స్టాండింగ్ జోన్ చైర్ పర్సన్ గా కొట్టురి సంతోష్ హౌస్ స్టాండింగ్ డిస్టిక్ చైర్ పర్సన్ అరిగే శ్రీనివాస్ గుర్తింపు పొందడం గౌరవంగా ఉందన్నారు. వాటితో పాటు వివిధ గ్రామాలలో గ్రామ ప్రజలకు మధుమోహం శిబిరాలు ఉచిత కంటి వైద్య శిబిరాలు పాఠశాలలోని కార్యక్రమాలు పేద వారి సహాయం చేయడం కార్యక్రమాలను ఒక సంవత్సరంలో చేపట్టడం జరిగిందన్నారు. క్లబ్బు వారి ఆధ్వర్యంలో సంవత్సరకాలం నిర్వహించిన కార్యక్రమాలను ప్రతిఫలంగా 9 అవార్డులను అందజేయడం జరిగిందన్నారు. సంవత్సరం పాటు పదవిలో ఉన్న సందర్భంగా కమిటీలోని సభ్యులు మద్దతుగా ఉండి సేవా కార్యక్రమాలు చేపట్టుటకు సహాయ సహకారాలు అందించిన వారికి పేరుపేరునా బీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి





-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన డిఆర్ఓ రాజేశ్వరి

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 29 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన షమీమ్ సుల్తాన తనకు ఇంటి స్థలం కరీంనగర్ లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు కరీంనగర్లో మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ పరిశీలించాలని డిఆర్ఓ తెలిపారు. రామగుండం జై భీమ్ నగర్ కు చెందిన గూపాల స్వామి తాను పక్షవాతంతో బాధపడుతున్నానని తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని ఎంబీఏ చదువు పూర్తి చేశానని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ధర్మారం మండలం మేడారం గ్రామానికి చెందిన సాన కొమురయ్య అంగన్వాడి టీచర్ గా పని చేస్తున్న కుటుంబం నుంచి అక్రమంగా దివ్యాంగుల పెన్షన్, వితంతు పెన్షన్ పొందుతున్న వారిపై చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ డి.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీరుకుళ్లలో వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

ఆత్మకూరు, జూన్ 29: (తెలంగాణ పత్రిక):





ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలోని శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, వేద మంత్రోచ్చారణలు, భజనలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. వేద పండితులు వేణుగోపాలస్వామి, బాబు, వద్దేవరం సాయిచరణ్ వేద మంత్రాలతో కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి వద్దేవరం వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ కడారి రఘునాథరావు, గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జలగం నర్సింగరావు, వైస్ చైర్మన్ పుల్లూరు బుచ్చన్న, చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ తాటిపర్తి మోహన్‌రావు, సిద్ధలింగ ఆలయ చైర్మన్ ఎన్నపురెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, సూరం రాధ, అంకతి రాజ్‌కుమార్, కాగితపు రాజు, పెనుగొండ కైలాసం తదితరులు పాల్గొన్నారు.


# కామారం తండాలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 29



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం కామారం తండాలో నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం పూర్ణహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని, సత్సంప్రదాయాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, మాజీ జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, స్థానిక సర్పంచ్ మోహన్ నాయక్ శేరిపల్లి సర్పంచ్, గోండ స్వామి, మల్లుపల్లి సర్పంచ్ ఇమ్మడి నరేష్ మాజీ సర్పంచులు పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి దయానంద్ యాదవ్, మంచాల లక్ష్మణ్, బందెల ప్రభాకర్, రాములు నాయక్, మండల నాయకులు ఏమ చంద్రం, రవీందర్ నాయక్, మున్యా నాయక్, పరుశురాం నాయక్, కందరి శ్రీనివాస్, బైండ్ల రాజ్ కుమార్, చాకలి నవీన్, గోపాల్ నాయక్, వినోద్ నాయక్, సురేందర్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



-సామాజిక సేవ కార్యకర్త హకీమ్

పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 29.

పోతంగల్ మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన గొంటి నగేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచిరం సామాజిక సేవకర్త , బిఆర్ఎస్ నాయకుడు ఎంఏ హకీమ్ దృష్టికి తీసుకువెళ్ళగా బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదానికి కారణమైన వారు తక్షణమే ఈ కుటుంబానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాన్సువాడ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులు తేల రవికుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సూద్దాం నవీన్, సోంపూర్ సాయినాథ్ ఆరిఫ్, ఏజాజ్, సమీర్ ,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
మంగళవారం
జూన్ 30 2026
కరీంనగర్


# బీసీ ల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి తక్షణమే ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి






-బీసీల ఆత్మగౌరవ భవనాల కోసం కేటాయించిన భూములను వెంటనే సంబంధిత బీసీ కులాలకు అప్పగించాలి.

-డా. వై. శివ ముదిరాజ్ మరియు బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 29.

తెలంగాణలో 2018లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కోకాపేట్, ఉప్పల్ భగాయత్ ప్రాంతాల్లో వివిధ బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం కేటాయించిన భూములను వెంటనే ఆయా కులాలకు అప్పగించాలని, ఆ భూములను అక్రమ కట్టడాలు, లీజులు లేదా ఇతర ప్రయోజనాలకు వినియోగించకుండా ప్రభుత్వం రక్షించాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ వద్ద డాక్టర్ వై. శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొని ప్రభుత్వాన్ని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వక్తలు మాట్లాడుతూ, బీసీల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిర్మించాల్సిన భవనాలు ఇప్పటికీ అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. కేటాయించిన భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అవసరాలకు మళ్లించకుండా, ఆయా కుల సంఘాలకు అధికారికంగా అప్పగించి ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీ కులాలకు కేటాయించిన భూములను బీసీ కుల సంఘాలకు తక్షణమే అప్పగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫీజు రీయింబర్స్మెంట్ రిలీజ్ చేసి విద్యార్థుల సర్టిఫికెట్స్ సమస్యలను తీర్చాలని అన్నారు. బీసీల కేటాయించిన భూముల్లో బీసీ విద్యార్థుల అవసరాలకు తగిన విధంగా భవనాలు నిర్మించాలని అన్నారు. అలాగే ఆ భవనాల్లో బీసీ విద్యార్థుల సంక్షేమం, పోటీ పరీక్షల శిక్షణ, గ్రంథాలయాలు, హాస్టళ్లు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, ఉపాధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఈ భవనాలు కేంద్రాలుగా మారేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం, బీసీ ఐక్యవేదిక మరియు మేదరి మహేంద్ర సంఘం యువజన అధ్యక్షులు కొంటు సుమన్, బీసీ ఐక్యవేదిక ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్, బీసీ ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, యాదవ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గంగుల మధు యాదవ్, మల్లేష్ యాదవ్, మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గె శ్రీనివాస్ పటేల్, శ్రీకాంత్ పటేల్, సోమేష్ పటేల్, పత్తి అనిల్ పటేల్, అమర శ్యామ్ పటేల్, తోట పటేల్, యాదగిరి పటేల్, కురుమ మహేష్, వడ్డెర యాదయ్య, సురేష్ గౌడ్, విజయ్ శాలివాహన, సంధ రాము ముదిరాజ్, కావ్యా ముదిరాజ్, ఎనిగల మహేష్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రధాన డిమాండ్లు:**

కోకాపేట్, ఉప్పల్ భగాయత్‌లో బీసీలకు కేటాయించిన భూములను వెంటనే సంబంధిత కుల సంఘాలకు అప్పగించాలి. కేటాయించిన భూములను అక్రమ నిర్మాణాలు, లీజులు లేదా ఇతర అవసరాలకు మళ్లించకుండా ప్రభుత్వం రక్షించాలి. బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి తక్షణమే నిధులు విడుదల చేయాలి. బీసీ విద్యార్థుల సంక్షేమం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసం ఈ భవనాలను అభివృద్ధిబీ కేంద్రాలుగా తీర్చిదిద్దాలి. బీసీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి సామాజిక న్యాయం చేయాలి.

# జిల్లాలో అనుమతి లేని విద్యాసంస్థలను మూసివేయాలి

-ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శివప్రసాద్

కామారెడ్డి, జూన్29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్. అఖిల భారత విద్యార్థి సమైక్య కార్యాలయంలోసమావేశం సమా వేషంలో జిల్లా కన్వీనర్ శివప్రసాద్ మాట్లాడుతూఅక్షరాలపై వ్యాపారం నిర్వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలి. కామారెడ్డి జిల్లాలో విద్యాసంస్థలు విచ్చలవిడిగా అనుమతి లేకుండా కొనసాగుఎతున్నాయని విద్యాశాఖ అధికారులు డిఇఓ జూనియర్ కళాశాల ఆర్ఐ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు కార్పొరేట్ విద్యాసంస్థలు కామారెడ్డిలో ప్రవేశించి విచ్చలవిడిగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని కేవలం నర్సరీ నుండి పదో తరగతి వరకు లక్షలాది రూపాయలు ఇష్ట రాజ్యాంగ యజమాన్యాలు వసూలు చేస్తున్నాయని డి ఓ చిలక కలెక్టర్ ఇప్పటికైనా గుర్తింపు లేని పాఠశాలల పైన అదే విధంగా కార్పొరేట్ నోబుల్ మోడల్ లాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని టైప్ బెల్టు పాఠ్యపుస్తకాలు పెన్నులు పెన్సిల్లు బ్యాగులు లబ్బర్ వంటి వాటిని కూడా కిరణ్ షాప్ లాగా స్కూలు అమ్మడం జరుగుతుందని కనీసం జీవో నెంబర్ పాటించకుండా విద్యను వ్యాపారంగా చూస్తున్నారని ఇప్పటికైనా కామారెడ్డి జిల్లాలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్ల పైన గుర్తింపు లేని స్కూలు పైన కఠిన చర్యలు తీసుకొని గుర్తింపులను రద్దు చేయాలని పాఠశాలలను మూసివేయాలని అదేవిధంగా అక్షరాల పైన వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై పిడి యాక్ట్ కేసులు పెట్టాలని అదేవిధంగా స్కూళ్లకు కనీసం ఆట స్థలాలు లేకుండా పరిమిషన్ ఇవ్వడం జరిగిందని చెప్పుకుంటున్న విద్యాసంస్థలను వారన్నారువారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ కో కన్వీనర్ సంపత్ కుమార్ సన్నీసిదార్ధ్ రాజు శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా ప్రెస్ క్లబ్ గుర్తింపు కార్డుల పంపిణీ







-కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, ఎస్సై

దమ్మపేట, జూన్ 29 (తెలంగాణ పత్రిక)

దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పగడాల రమాదేవి, ఎస్సై రాజేష్ కుమార్ హాజరై పాత్రికేయులకు ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పగడాల రమాదేవి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా సేవలు ఎంతో విలువైనవని అన్నారు. ఎస్సై రాజేష్ కుమార్ మాట్లాడుతూ, పాత్రికేయ వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని, ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని సూచించారు. వృత్తి నిబద్ధతతో పనిచేస్తే సమాజంలో గౌరవం లభిస్తుందని, పాత్రికేయుల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సీపీఐ పార్టీ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పండూరి వీరబాబు మాట్లాడుతూ, ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు ప్రతి పాత్రికేయుడు సహకరించాలని, ఐక్యంగా ఉంటూ వృత్తి గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. అలాగే, ఏ సమస్య వచ్చినా దానిని కలం ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లి, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిరంతరం సేవలందించాలని సూచించారు. ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ దస్తగీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నడ్డి సాయి, వైస్ చైర్మన్ మేకల ఉపేందర్, ట్రెజరర్ నీలం రాజేశ్వరి, ప్రచార కార్యదర్శి ఎండి సాలార్, కార్యవర్గ సభ్యులు బి. ఆనంద్, బి. రాకేష్, ఎస్కే కాసిం, సిహెచ్. శ్రీనివాసరావు, బి. నాగ శివాజీ, టి. సాయికృష్ణ కుమార్, పి. కిరణ్, డి. గోపి, ఎస్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓలకు ఎస్ఐఆర్ కిట్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ,జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఎస్ఐఆర్ కిట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం తన చాంబర్ లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు)కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, పూరించిన ఫారాలను సకాలంలో సేకరించాలని ఆదేశించారు. బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి బీఎల్ఓ బాధ్యతాయుతంగా పనిచేయాలని, బీఎల్ఓ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వి గిరి , తహసీల్దార్ హిమ బిందు ఎన్నికల విభాగం అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలకు బెంచీలు కుర్చీలు ప్లేట్లు వితరణ

-బిఆర్ఎస్ నాయకుడు ఏం.ఎ.హకీమ్



పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 29.

పోతంగల్ మండలంలోని దోమలేడ్గి గ్రామంలోని యుపిఎస్ పాఠశాలకు సామాజిక సేవకర్త బిఆర్ఎస్ నాయకుడు ఎం.ఏ. హకీం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కావలసిన బెంచీలు, కుర్చీలు, ప్లేట్లను స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాఠశాల సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాన్సువాడ నియోజకవర్గ నాయకుడు మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జుబేర్ విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో గురువులు చెప్పిన పాటలను నేర్చుకునే విద్య వంతులుగా మారి ఉన్నత చదువులు చదవాలని వారికి సూచించారు .తల్లిదండ్రులు కోరిక మేరకు పాఠశాలను ప్రతి దినం వస్తూ ఉన్నత చదువులకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ కోటగిరి మండల సీనియర్ నాయకులు తేల్ల రవికుమార్ మాట్లాడుతూ ...మా తండ్రిగారు ఈ గ్రామంలోని ఉపాధ్యాయులుగా చేశారని గుర్తు చేసుకుని పాఠశాల ఉపాధ్యాయ బృందానికి విద్యార్థిని విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను అందజేయతనికి నా వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఏ సమయంలోనైనా పాఠశాల కావలసిన అవసరాలు ఉన్నచో మా దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయ బృందానికి కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎం ఏ హకీమ్ కు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సూర్ధం నవీన్ నాయకులు తెల్ల రవికుమార్, గ్రామ ఉపసర్పంచ్ బీమ్ రావు కోమటి గంగాధర్,సమీర్, ఆరిఫ్ ఎజాజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ప్రయోజనాలే లక్ష్యం

-నాణ్యమైన విత్తనాలే విక్రయించాలి.....
-ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్

నంగునూరు, జూన్ 29(తెలంగాణ పత్రిక):



రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా ప్రతి వ్యాపారి బాధ్యతగా వ్యవహరించాలని ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో నిల్వ ఉన్న విత్తనాల నాణ్యత, గడువు తేదీలు, ధరల జాబితా, విక్రయ విధానాలను పరిశీలించి వ్యాపారులకు పలు సూచనలు చేశారు. కాలం చెల్లిన విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మవద్దని చెప్పారు. ఎంఆర్పీ కంటే అధిక ధరలు వసూలు చేయరాదని హెచ్చరించారు. రైతులకు ప్రతి కొనుగోలుపై తప్పనిసరిగా బిల్లు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సన్న వడ్ల విత్తనాలనే రైతులకు అందించాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం ద్వారా పంటల దిగుబడి పెరగడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యాపారులను కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో రైతులు, విత్తన దుకాణాల యజమానులు, నంగునూరు యువత పాల్గొన్నారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠ మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి

-ప్రజల సుఖశాంతులు, సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు

నంగునూరు, జూన్ 29(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన పునః ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొనాలని ఆయన ప్రార్థించారు. గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ప్రముఖ వేద పండితుడు జనమంచి సీతారామ శర్మ, పూజారి రామాచారి తదితరులు రాజేశ్వర్ రెడ్డికి వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు. దీనివల్ల సేవాభావం, భక్తి, నైతిక విలువలను బలోపేతం అవుతాయని అన్నారు. ఈ మహోత్సవంలో సిద్ధన్నపేట గ్రామ సర్పంచ్ సంగు పురేందర్, గట్ల మల్యాల మాజీ ఉప సర్పంచ్ ప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓజల్, గోవిందారం రవి, ముత్యాల కరుణాకర్, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో పల్స్ పోలియో ఇంటింటి సర్వే కొనసాగింపు

-40927 మంది చిన్నారులకు పోలియో చుక్కలు..
99.49 శాతం పూర్తి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 29, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లాలో పల్స్ పోలియో ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అంజెలా ఆల్ఫ్రెడ్ తెలిపారు.పోలియో బూత్‌లలో పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన 0--5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారని వెల్లడించారు.ఈ సందర్భంగా నిర్వహించిన గృహ సందర్శన సర్వేలో మొత్తం 91,856 ఇళ్లను సందర్శించి 2,249 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం లక్ష్యం 41,147 మంది చిన్నారులు కాగా, ఇప్పటివరకు 40,927 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి 99.49 శాతం పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు.సర్వే సందర్భంగా ప్రతి ఇంటిలో 0--5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులను గుర్తించి, పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు వెంటనే టీకాలు అందిస్తున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డీఎంహెచ్ఓ కోరారు.పోలియో వ్యాధి నివారణకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని, జిల్లాలో ఏ ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని డా. అంజెలా ఆల్ఫ్రెడ్ తెలిపారు.

# 'సర్' జాబితాలో పేరు లేదని.. జైలుకు పంపుతారనే భయంతో ఓ వ్యక్తి ఆత్మహత్య

హైదరాబాద్ లో ఒక అత్యంత హృదయవిదారకమైన సంఘటన చోటుచేసుకుంది. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల సవరణ కోసం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ.. ఒక సామాన్యుడి ప్రాణం తీసింది. 'సర్' లిస్ట్‌లో తన పేరు లేకపోవడంతో, తనను జైలుకు పంపుతారనే భయంతో బోరబండ ఏరియాలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బోరబండ ప్రాంతంలోని భరత్‌నగర్ నివాసి అయిన షేక్ ముజిబుర్ రహ్మాన్ (51) ఒక సాధారణ కారు డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అందులో ఇద్దరు పిల్లలు మానసిక వికలాంగులు. అయితే ముజిబుర్ పేరు పాస్‌పోర్ట్ తో పాటు ఇతర ప్రభుత్వ ఐడెంటిటీ కార్డులలో తప్పుగా పడటంతో... వాటిని సరిచేసుకోవడానికి ఏజెంట్ల చుట్టూ తిరుగుతూ ఇప్పటికే భారీగా ఖర్చు చేసి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడు. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ప్రక్రియలో తన డాక్యుమెంట్లు సరిపోలడం లేదని, సర్ జాబితాలో తన పేరు లేదని ముజిబుర్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. లిస్ట్‌లో పేరు లేకపోతే పోలీసులు వచ్చి తనను జైలుకు పంపుతారని... అదే జరిగితే తన ఇద్దరు దివ్యాంగ పిల్లలను, కుటుంబాన్ని ఎవరు చూసుకుంటారంటూ భార్య వద్ద నిత్యం ఆవేదన చెందేవాడు. భార్య ఎంత ధైర్యం చెప్పినా సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాల వల్ల అతడిలో భయం పోలేదు. ఈ తీవ్ర మానసిక ఒత్తిడి భరించలేక ముజిబుర్ తన ఇంటి బయట ఉన్న షెడ్డు ఇనుప రాడ్‌కు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిజంగానే 'సర్' భయంతోనే చనిపోయాడా లేక ఇతర ఆర్థిక, ఆరోగ్య కారణాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# అమర్‌నాథ్ యాత్రకు శ్రీకారం..

ప్రతిష్ఠాత్మక శ్రీ అమర్‌నాథ్ జీ యాత్ర-2026 లాంఛనంగా ప్రారంభమైంది. సోమవారం పవిత్ర గుహాలయంలో 'ప్రథమ పూజ'ను శాస్త్రోక్తంగా నిర్వహించారు. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ కార్యక్రమంలో పాల్గొని, యాత్ర సన్నాహాలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మంచులింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "హర హర మహాదేవ్! శ్రీ అమర్‌నాథ్ జీ పవిత్ర గుహలో ప్రథమ పూజ నిర్వహించడం నిజంగా నా అదృష్టం. ఇది వార్షిక యాత్రకు లాంఛనమైన ప్రారంభం. బాబా బర్ఫానీ ఆశీస్సులతో ప్రజలందరూ శాంతి, శ్రేయస్సు, సంపూర్ణ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభమై, ఆగస్టు 28న శ్రావణ పౌర్ణమి, రక్షా బంధన్ పండుగలతో ముగుస్తుంది. మొత్తం 57 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగనుంది. యాత్రను సురక్షితంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మనోజ్ సిన్హా తెలిపారు. "యంత్రాంగం, పుణ్యక్షేత్రాల బోర్డు, సైన్యం, పోలీసులు, ఇతర భద్రతా దళాలు, స్థానిక ప్రజలు, సేవా ప్రదాతలు, వాలంటీర్లు అందరూ పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నారు. భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందించడానికి సర్వం సిద్ధం చేశాం" అని ఆయన భరోసా ఇచ్చారు. భారీగా మెరుగుపరిచిన మౌలిక సదుపాయాలు, అదనపు సౌకర్యాలతో యాత్రికులకు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. అనంతనాగ్ జిల్లాలోని కశ్మీర్ హిమాలయాల్లో, సముద్ర మట్టానికి 3,880 అడుగుల ఎత్తులో ఈ పవిత్ర గుహ ఉంది. ఇక్కడి మంచుతో సహజసిద్ధంగా ఏర్పడే శివలింగాన్ని భక్తులు శివుని దివ్య శక్తులకు ప్రతీకగా భావిస్తారు. యాత్రికులు ప్రధానంగా రెండు మార్గాల ద్వారా గుహకు చేరుకుంటారు. సంప్రదాయ పహల్గామ్ మార్గంలో ప్రయాణానికి నాలుగు రోజులు పడుతుంది. అయితే, బల్తాల్ బేస్ క్యాంప్ నుంచి వెళ్లే యాత్రికులు దర్శనం చేసుకుని అదే రోజు తిరిగి రావచ్చు.

# హర్మూజ్ సంక్షోభంలో భారత్ విజయం..

ఈ చర్యల వల్లే వినియోగదారులపై ప్రభావం పడలేదని వ్యాఖ్య ప్రపంచాన్ని కుదిపేసిన ఇంధన సంక్షోభ సమయంలో పరిస్థితిని భారత్ సమర్థంగా ఎదుర్కొందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. హర్మూజ్ జలసంధిని దాదాపు నాలుగు నెలలు మూసివేసినా దేశంలో ఇంధన సరఫరాపై ఎలాంటి ప్రభావం పడకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. టోల్ చెల్లించకుండానే 12కు పైగా ఎల్‌పీజీ నౌకలను హర్మూజ్ నుంచి తరలించామని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని పురీ పేర్కొన్నారు. ముడిచమురు దిగుమతులను ఒక్క దేశానికే పరిమితం చేయకుండా పలు దేశాల నుంచి తెప్పించామని చెప్పారు. దీంతో దేశంలో వంటగ్యాస్, ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడలేదన్నారు. సంక్షోభ సమయంలో దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తిని కూడా భారీగా పెంచామని వివరించారు. ఇంతకుముందు వంటగ్యాస్ ఉత్పత్తి చేయని రిఫైనరీలను కొద్ది రోజుల్లోనే మార్పులు చేసి ఎల్‌పీజీ తయారీకి సిద్ధం చేశామని చెప్పారు. దీంతో రోజుకు 35 వేల మెట్రిక్ టన్నులుగా ఉన్న ఉత్పత్తిని 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచగలిగామని తెలిపారు. వంటగ్యాస్ కొరత రాకుండా అల్జీరియా, జపాన్, కెనడా వంటి దేశాలతో కొత్త సరఫరా ఒప్పందాలు కుదుర్చుకున్నామని పురీ చెప్పారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి: బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

తెలంగాణ సమగ్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, 'డబుల్ ఇంజిన్ సర్కార్' వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నేడు ఘట్‌కేసర్ సమీపంలో జరిగిన 'వికసిత్ భారత్ స్టూడెంట్ కాంక్లేవ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నితిన్ నబిన్ మాట్లాడుతూ.. "ప్రస్తుత యువతరం దేశ వ్యతిరేక ఆలోచనలతో కాకుండా, దేశ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోంది. కొందరు క్రీడల్లో, మరికొందరు స్టార్టప్‌లతో తమ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును నిర్మిస్తున్నారు. దేశంలో 2.25 లక్షల మంది యువత స్టార్టప్‌ల ద్వారా ఉద్యోగ సృష్టికర్తలుగా మారారు" అని అన్నారు. దేశ రాజ్యాంగాన్ని, సంస్కృతిని ప్రశ్నించేవారు నిజమైన యువతరం కాదని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే దేశంలో 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు, 125కు పైగా యునికార్న్‌లు ఆవిర్భవించాయని తెలిపారు. "నేటి యువత ఉద్యోగాలు సృష్టించే వారిగా మారుతున్నారు. వారి ఆవిష్కరణలు, సామర్థ్యాలు దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి" అని వివరించారు. యువత రాజకీయాల్లోకి రావాలని, స్పష్టమైన లక్ష్యంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై నితిన్ నబిన్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర యువతకు ఉపాధి, అభివృద్ధి వంటి కీలక హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ యువతలో అపారమైన ప్రతిభ, నైపుణ్యం ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

# తెలంగాణ మహిళలకు గుడ్ న్యూస్.. ప్రభుత్వం మరో కొత్త పథకం.. ప్రారంభానికి అంతా రెడీ.

తెలంగాణ పత్రిక ప్రతినిధి.



మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. రైస్ మిల్లుల బాధ్యతలను అప్పగించనుంది. పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల తరహాలోనే ఇప్పుడ రైస్ మిల్లులను మంజూరు చేయనుంది. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి తెలిపారు.తెలంగాణలోని మహిళలకు గుడ్ న్యూస్. ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మహిళలకు రైస్ మిల్లుల బాధ్యతలు అప్పగించనుంది. ఇప్పటికే మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు అప్పగించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో రైల్ బిల్లులను అప్పగించనుంది. దీని ద్వారా మహిళలు ఆదాయం పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చు. త్వరలోనే మహిళలకు రైస్ మిల్లులు మంజూరు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది కోటీశ్వరులుగా మార్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాలను అమలు చేస్తోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. దానికనుగుణంగా ఇప్పుడు అడుగులు వేస్తోంది.పొంగులేటి కీలక ప్రకటన మహిళలకు ఆధునిక రైస్ మిల్లులను మంజూరు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి భాగస్వామ్యంతో మహిళలకు రైస్ మిల్లులు కేటాయిస్తామని, నేలకొండపల్లి మండలంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో మహిళా సంఘాలకు ఇప్పటికే పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ వంటి వాటిని అప్పగించామని, ఈ కార్యక్రమాలు ఇప్పటికే విజయవంతమయ్యాయని అన్నారు. త్వరలో ప్రవేశపెట్టబోయే రైస్ మిల్లుల కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఎదుగుదలకు ఉపయోగపడుతుందని అన్నారు. రైతులు తమ పొలాల్లో పండించిన ధాన్యాన్ని మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి మిల్లుల్లోనే నాణ్యమైన బియ్యంగా మార్చి మార్కెటింగ్ చేసేలా కొత్త వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు పొంగులేటి స్పష్టం చేశారు. ప్రతీ పథకంలోనూ మహిళలకు పెద్ద పీట వేస్తున్నామని, రైస్ మిల్లులు వల్ల మహిళలకు ఉపాధి లభిస్తుందని అన్నారు. అంతేకాకుండా దళారీల వ్యవస్థకు కూడా అడ్డుకట్ట పడుతుందని ప్రభుత్వం తెలిపింద. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని మహిళా సంఘాలు ఉపయోగించుకోవాలని పొంగులేటి సూచించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143